


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 144

ఆదివారం | 16 మార్చి 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. విదియ మ.2.51, హస్త ఉ.10.05, వర్జ్యం సా.6.57 నుంచి 8.43 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు



## స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ

# భాగస్వాములు కావాలి

● అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం ● కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం ● తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ● ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.


2 లో

## ఆపరేషన్ చేయూత పట్ల మావోయిస్టుల ఆకర్షణ


3 లో

● 64 మంది మావోయిస్టుల లొంగుబాటు ● లొంగిపోయిన మావోలకి రూ.16 లక్షల అందజేత ● వివరాలు వెల్లడించిన మల్టీ జోన్ - 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలతో సహా దళసభ్యులందరూ ఆయుధాలను వీడి స్వచ్ఛందంగా లొంగిపోవాలని మల్టీ జోన్-1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. హేమచంద్రాపురంలోని జిల్లా సాయుధదళ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగుదాం


2 లో

● ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యం ● మంత్రి సత్య కుమార్ యాదవ్

## ఎమ్మెల్యేలు, ఎంపీలకు అవార్డులు

● అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్' ● పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' ● విజేతల ఎంపికకు కమిటీ ఏర్పాటు

వివరాలు-2లో

## అభివృద్ధి, సంక్షేమం.. మా ప్రభుత్వానికి

# రెండు కళ్లు

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● రూ.75 లక్షలతో పెద్దగువ్వలపల్లి-కల్లుకుంట బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజ ● రొద్దంలో రూ.5.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం ● త్వరలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణాలు ● గోకుల షెడ్ల నిర్మాణ పనులు కూడా... ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత

అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. కేవలం ఎనిమిది నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుంచి కల్లుకుంట క్రాస్ వరకు రూ.75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామన్నారు. రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్లా 75 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామన్నారు.


3 లో

## సీఎం ప్రసంగాన్ని విపక్షం వాకౌట్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమరావతిలో వైభవంగా

# శ్రీవేంకటేశ్వర కల్యాణం

● హాజరైన గవర్నర్, సీఎం ● ఆలయ నమూనా గోపురాలతో విశాలమైన వేదిక ఏర్పాటు ● పచ్చటి తోరణాలు, దశావతారాల కటౌట్లతో ప్రాంగణం అలంకరణ

రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వర కల్యాణ మహోత్సవం వైభవంగా కొనసాగుతోంది. వైకుంఠవాసుడి కల్యాణం కోసం నవ్యనగరి అమరావతి ఆధ్యాత్మిక సొబగులద్దుకుంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.


6 లో

## హిందీ తప్పనిసరి అని ఎక్కడా చెప్పలేదు




● నిన్న జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం ● సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని ● ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని విమర్శలు

వివరాలు-2లో

## తెలంగాణ అసెంబ్లీలో

# పల్లా V/S భట్టి


● కాంగ్రెస్ సర్కారు అహంకారంతో వ్యవహరిస్తోందన్న పల్లా ● వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ భట్టి కౌంటర్ ● మహిళా వర్సిటీని ఏనాడైనా సందర్శించారా అంటూ ప్రశ్న ● విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మంచి సలహాలు ఇస్తారనుకున్నాం ● పల్లా విమర్శలను కొట్టి పారేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు.



## అంతా ఇంతే!




ఉత్తమ హాస్యనట చక్రవర్తి బిరుదు ఇచ్చేద్దాం సార్

## నా ఫొటోలు మార్ఫింగ్ చేశారు

# ఇక వదిలేది లేదు

● ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలన్న సీతక్క ● సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు ● సోషల్ మీడియాకు హద్దు ఉండాలన్న సీతక్క



## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు

# 42% కేటాయించాలి

● గత పది సంవత్సరాలలో బీసీలకు కేవలం 6% మాత్రమే బడ్జెట్ కేటాయించారు ● రెండు శాతంలోపే ఖర్చు చేశారు ● ఈ 6%లోనే బతుకమ్మ చీరలు, రైతుబంధు ● అన్ని బీసీ కులాల ఫెడరేషన్లకు ప్రభుత్వాలు విధించిన ఎంగిలి మెతుకులు ● బడ్జెట్‌లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించిన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ. చిరంజీవులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో బీసీలకు 42 శాతం వాటా కేటాయించాల్సిందేనని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు డిమాండ్ చేశారు. శనివారం నాడు సాయంత్రం బేగంపేటలోని ప్లాజా హోటల్లో రాష్ట్ర బడ్జెట్ బీసీల వాటా సబ్ ప్లాన్ ఆవశ్యకత పై నిర్వహించిన సెమినార్లో గత పది సంవత్సరాలుగా బీసీలకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.


6 లో

## పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో

# మార్పు రావాలి


2 లో

● స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం ● మంగళగిరిలోని ఎకో పార్క్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

## హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు : పవన్ కల్యాణ్




● నిన్న జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం ● సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని ● ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు

జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాష, తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయితీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం ● గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు పరదాలు కట్టుకుని తిరిగారు ● కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం ● తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ● ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం :**

1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లు అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షిణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది.



**స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి**

గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మున్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను. . ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే స్వచ్ఛమైన ఏపీ తయారుచేయాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. విశాఖ ,గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22 మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027 నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మ గౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72 వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్స్ లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మిస్తాం.

**ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగానికి పెర్మామెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారుచేశాం. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు , పంచాయతీ రాజ్ కు 28 పాయింట్లు, ఎడ్యుకేషన్ కు 14 పాయింట్లు, టూరిజంకు 11 పాయింట్లు, ఇండస్ట్రీస్కు 13 పాయింట్లు, హాస్టల్స్ కు 11 పాయింట్లు , ఎండోమెంట్ కు 11 పాయింట్లు , ఆస్పత్రులకు 9 పాయింట్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కు 5 పాయింట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు 7 పాయింట్లు, మార్కెట్స్ కు 9 పాయింట్లు, హైవేస్ కు 3 పాయింట్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 7 పాయింట్లు చొప్పున ఇచ్చాం.

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి

● ప్రజల్లో చైతన్యం కోసం మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం ● స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతాం ● మంగళగిరిలోని ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్ ● పార్క్‌లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి ● పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, ఘనంగా సత్కరించిన మంత్రి



మంగళగిరిః పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

**పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా... తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

**స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి**

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి.





అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు. ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.


# స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగుదాం

● ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యం ● మంత్రి సత్య కుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చునని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యాశాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద శనివారం ఉదయం ఏర్పాటుచేసిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన పార్కులో మంత్రి పలు మొక్కలను నాటారు. అలాగే కార్యక్రమానికి ప్రక్కనే ఉన్న 19వ వార్డు లో మంత్రి పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి రోడ్డును ఊడ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అత్యంత పరిశుభ్రత ప్రాంతంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ధర్మవరంను తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే కూటమి ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో అగ్రగామిగా నిలపాలని దృఢ సంకల్పంతో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. 2014 సంవత్సరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు మంత్రి గుర్తు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మవరం ప్రాంతానికి ఎంతో ప్రత్యేకత ఉందని అందువల్ల ఈ ప్రాంత ప్రజలు సామాజిక బాధ్యతతో ధర్మవరం ను సుందర వనంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడమే తన ధ్యేయం అని దీనికై రాబోయే రోజుల్లో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత చాలాకాలంగా ఈ పార్క్ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేసి నూతన పార్కుగా ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఉన్నారు. ప్రస్తుత పార్కులో ప్రస్తుత పార్కులో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిసరాల శుభ్రత అంటే ప్రభుత్వం లేదా పరిశుద్ధ కార్మికుల బాధ్యత అనే ఆలోచనను పక్కకు పెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్న భావన పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. డయేరియా, మలేరియా, చికెన్ గునియా తదితర లాంటి రోగాల బారిన పడకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేచర్ తదితర అనేక సర్వే సంస్థలు కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణపై హెచ్చరిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంతో పాటు విద్యార్థులు పరీక్షల అనంతరం వేసవి సెలవు సమయంలో ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం , రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శుభ్రతను స్వచ్ఛతను మన జీవితంలో ఒక భాగంగా పరిగణించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. పరిశుభ్రతతో పాటు ధర్మవరంలో ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు దోహదపడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ అలాగే సుమారు 57 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే ప్రయత్నం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మవరంలో గత కొంత కాలంగా సుమారు 57వేల పేరుకుపోయిన చెత్తను తొలగించే క్రమంలో యం ఆర్ ఎఫ్ ప్రాజెక్టు రూ. 2.కోట్ల 50 లక్షలతో డంపింగ్ యార్డ్ వర్మి కంపోస్టు ఏర్పాటు చేశామని తద్వారా వచ్చే ఎరువులను ఇలాంటి పార్కులకు పురపాలక సంఘం ఉపయోగించడం పట్ల మంత్రి అభినందించారు. తదితరకార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేలు, ఎంపీలకు అవార్డులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది. ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

## ఏపీ గవర్నర్‌ను కలిసిన వైఎస్ సునీత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మాజీ మంత్రి, దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ (శనివారం) సాయంత్రం విజయవాడ రాజ్ భవన్‌కు వెళ్లిన సునీత.. తన తండ్రి హత్యకేసుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. వివేకాను అతి కిరాతంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ తైక్వాండో విన్నర్స్‌ను అభినందించిన ఎంపి కేశినేని చిన్ని



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి క్యాడిట్ (అండర్ 14) , సీనియర్ తైక్వాండో పోటీల్లో 46 పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్ మలిశెట్టి అంకమ్మరావు, టీమ్ మేనేజర్‌ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ శనివారం ఎంపి కేశినేని శివనాథ్ ను తైక్వాండో క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు చెందిన కోచ్ అంకమ్మరావు తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందిన 25 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 16 రాష్ట్రాల నుండి మొత్తం 600 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు 19 బంగారు పతకాలు , 16 వెండి , 11 కాంశ్య పతకాలు గెల్చుకున్నట్లు కోచ్ అంకమ్మరావు ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. పతకాలు సాధించిన క్రీడాకారులతో మాట్లాడి వారిని అభినందించటంతో పాటు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో 46 పతకాలు సాధించేలా శిక్షణ ఇచ్చిన కోచ్ అంకమ్మరావును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో క్రీడాకారులు కలతోటి దామిని, రిట్సిక, అక్షిత, అఖిలేష్, ధరణి, పూజిత, వంశీ, దినేష్, సాత్విక , బాలచందర్, శిరీషలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడేమో మీరే గెలిపించాలన్నారు ఇప్పుడేమో వర్మ నీ ఖర్మ అంటున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపుకు తామే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ అని జనసేన నేత నాగబాబు చేసిన వ్యాఖ్యల పట్ల వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. నాగబాబుకు పదవి రాగానే చాలా తేడా కనిపిస్తోందని అన్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసినట్టుగా ఉందని విమర్శించారు. నాడు పిఠాపురంలో పవన్ ను మీరే గెలిపించాలన్నారు... ఇప్పుడు వర్మ, మీ ఖర్మ అంటున్నారు... కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారు... పిఠాపురం మీ అడ్డా అంటున్నారు... ఇక్కడ మీరు గెలిచింది తొలిసారి మాత్రమే అని అంబటి స్పష్టం చేశారు. ఇక జగన్ ఓ హాస్యనటుడు అని, వైఎస్ కొడుకు కాబట్టే సీఎం అయ్యాడని జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు వ్యాఖ్యలు చేయడంపైనా అంబటి రాంబాబు స్పందించారు. చిరంజీవి తమ్ముడు కాకపోయి ఉంటే పవన్ కల్యాణ్ పరిస్థితి ఏమిటి? అని సూటిగా ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ఏంటనేది క్లైమాక్స్ లో తెలుస్తుందని అన్నారు. జగన్ ఓ కమెడియన్ అని నాగబాబు అంటున్నారని... ఢిల్లీ పీఠానికే భయపడని వ్యక్తి జగన్ అని అంబటి స్పష్టం చేశారు. మీరా జగన్ గురించి మాట్లాడేది... మీరు ఇక్కడిదాకా రావడానికే 16 ఏళ్లు పట్టింది అని విమర్శించారు. నిన్న జనసేన సభకు వచ్చిన జనాన్ని చూసి జబ్బలు చరుచుకోవాల్సిన అవసరం లేదని, అధికారం ఉంది కాబట్టి డబ్బు ఖర్చు పెట్టారు... జనం వచ్చారు... ఇందులో విశేషమేమీ లేదని అన్నారు. అసలు, పిఠాపురంలో జరిగింది దశ దిశ లేని సభ అని, ఏం చెప్పాలనుకున్నారో అది చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు.

## గుంటూరు మేయర్ మనోహర్ రాజీనామా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు మేయర్, వైసీపీ నేత కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో మేయర్గా ఎన్నికైన మనోహర్, ఏడాది పదవీకాలం ఉండగానే రాజీనామా చేశారు. కాగా, గత నెలలో జరిగిన గుంటూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలను టీడీపీ, జనసేన కార్పొరేటర్లు కైవసం చేసుకున్నారు. అటు, వైసీపీ నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో వైసీపీకి పరాభవం తప్పలేదు. ఈ నెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది.

## నేడు ఏపీలో వడగాల్పులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మార్చిలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో ఆదివారం, సోమవారాల్లో తీవ్ర వడగాల్పులు వీచనున్నాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చి 16 ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదావు 45 మండలాల్లో ఈ వడగాల్పు ప్రమాదం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 11 మండలాలు, విజయనగరం జిల్లాలో 16 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 13, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 3, కాకినాడ జిల్లాలో 1, తూర్పుగోదావరి జిల్లాలో 1 మండలాల్లో తీవ్ర వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. మార్చి 17 సోమవారం 34 మండలాల్లో తీవ్ర వడగాల్సులు, 171 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 8 మండలాలు, విజయనగరం జిల్లాలో 13, పార్వతీపురం మన్యం జిల్లాలో 13 మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఉంటాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 18, విజయనగరంలో 12, పార్వతీపురం మన్యంలో 2, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 9, విశాఖపట్నంలో 1, అనకాపల్లిలో 14, కాకినాడలో 13, కోనసీమలో 7, తూర్పు గోదావరిలో 19, పశ్చిమ గోదావరిలో 3, ఏలూరులో 14, కృష్ణాలో 9, ఎన్టీఆర్లో 8, గుంటూరులో 12, బాపట్లలో 1, పల్నాడులో 24, ప్రకాశం జిల్లాలో 5 మండలాల్లో వడగాల్పులు ఉంటాయని తెలిపారు.

## తెరపైకి మళ్ళీ ఈ ఫార్ములా కార్ రేస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాదులో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సెషన్ లోపే తనకు నోటీసులిచ్చేందుకు ఏసీబీ సిద్ధమవుతోందని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేయడం హాట్ టాపిక్ గా మారింది,ఈసారి విచారణతో పాటు కేటీఆర్ అరెస్ట్ కూడా ఉంటుందన్న ప్రచారం బీఆర్ఎస్ వర్గాల ను ఆందోళనకు గురిచేస్తోం దట. గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సిద్ధమవుతున్న వేళ..ఈ కార్ రేస్ కేసు ఏ మలుపు తీసుకుంటుందో నన్న ఉత్కంఠ కొనసాగు తోంది.ఫార్ములా ఈ కారు రేస్ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిం దని, నిబంధనలకు విరు ద్ధంగా కోట్ల రూపాయలను విదేశాలకు తరలించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపి స్తోంది. దీంతో గత బీఆర్ఎస్ హయాంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో పాటు పలువురు అధికారులపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీంతో కేటీఆర్ పేరును ఎఫ్ఐఆర్లో నమోదు చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను కొట్టేయాలని కేటీఆర్ పిటీషన్ను వేయ గా..విచారణకు హాజరు కావాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో ఏసీబీ విచారణకు హాజర్యారు కేటీఆర్. ఇదే సమయంలో ఈడీ కూడా ఈ కార్ రేసుపై కేసు నమోదు చేయగా.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణకు కూడా హాజరై అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు కేటీఆర్. ఆ తర్వాత వ్యవహారం అంతా సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు మరోసారి తనకు ఏసీబీ, ఈడీ నోటీసులు ఇచ్చేందుకు రెడీ అవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోపే తనకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని కేటీఆర్ భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టే బడ్జెట్లో ఏమీ ఉండదని, అందుకే ప్రజల దృష్టిని డైవర్ట్ చేసేందుకు మరోసారి ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చే ప్రయత్నం జరుగు తోందని కేటీఆర్ చెబుతు న్నారట. అంతేకాదు తనను అరెస్ట్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆయన అంటున్నారట. ఇలా కేటీఆరే ఇప్పుడు ఈ కార్ రేస్ అంశాన్ని లేవనె త్తి..తనకు మళ్లీ నోటీసులు ఇస్తారని చెప్పడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుం దన్న చర్చ జరుగుతోంది. రేపటి నుంచి ఈనెల 27 మధ్యలో ఎప్పుడైనా తనకు ఏసీబీ నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తుందని కేటీఆర్ డేట్స్ సహా చెప్ప డంతో అరెస్టు ఆయనకు పక్కా సమాచారం ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసు దర్యాప్తు ఫైనల్ స్టేజ్కు చేరుకుందట.

# మే నెలలో తల్లికి వందనం

- అర్హతలపై మార్గదర్శకాలు విడుదల
- రూ.13 వేల కోట్లు అవసరం
- విద్యార్థికి 75 శాతం హాజరు ఉండాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మే నెలలో తల్లికి వందనం కార్యక్రమం అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమ లు చేస్తామని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసిందని విమర్శించారు. బడ్జెట్ లో ఇప్పటికే పథకాలు నిధులు చేసిన ఏపీ ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పైన గతంలో ఏ హామీ ఇచ్చామో.. అదే విధంగా అమలు చేస్తామని.. మే నెలలో తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రకటించారు. తల్లికి వందనం అమలు ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. తణుకు పర్యటనలో భాగంగా చంద్రబాబు స్థానికులతో ముఖా ముఖి నిర్వహించారు. ఆ సమయంలో తల్లికి వందనం అమలు పైన ప్రకటన చేసారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందే మే నెలలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వం 2025–26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. ఈ మేరకు బడ్జెట్ లో తల్లికి వందనం పథకం అమలు కోసం నిధులు కేటాయించారు. ఎన్నికల సమయంలో కూటమి నేతలు తాము అధికారంలోకి వస్తే తల్లికి వందన పథకం కింద బడి కి వెళ్లే ప్రతీ విద్యార్థి తల్లి ఖాతాలో రూ 15 వేలు చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఈ ఏడాది బడ్జెట్ లో ఈ పథకం అమలు కోసం కేటాయింపులు చేసారు. మే నెలలో అమలు చేసేలా మార్గదర్శకాల పై కసరత్తు జరుగుతోంది. మే లో నిధుల జమ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే మే నెలలో ఈ పథకం కింద తల్లుల ఖాతా ల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకం అమలు పైన మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతీ తల్లి ఖాతాల్లో ఈ పథకం కింద నిధులు జమ చేస్తామని ప్రకటించారు. హామీ ఇచ్చిన విధంగా ప్రతీ ఇంటా చదువుకునే ప్రతీ ఒక్కరికి ఈ పథకం అమలు అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. మంత్రి లోకేష్ ఈ పథకాల అమలు పైన స్పష్టత ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలో ఇస్తామని చెప్పారు. బడ్జెట్లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించామని చెప్పారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ.5,540 కోట్లు కేటాయించారని.. గతంతో పోలిస్తే ఇది 50 శాతం అధికమని చెప్పుకొచ్చారు. మార్గదర్శకాలు మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంత మంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. వైసీపీ మాత్రం రాష్ట్రంలో బడికి వెళ్తున్న పిల్లల సంఖ్య 82 లక్షలుగా ఉందని.. ఇందు కోసం రూ 13 వేల కోట్లకు పైగా అవసరం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వం దీని పైన స్పష్టత ఇచ్చింది. అర్హతల విషయంలో గతంలో 75 శాతం హాజరు తప్పని సరి చేసారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం ఈ నిబంధన కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. పథకం అమలు కోసం అధికార యంత్రాంగం మార్గదర్శకాల పైన కసరత్తు చేస్తోంది. త్వరలోనే వీటిని అధికారికంగా ఖరారు చేయనున్నారు.

## పవన్ కల్యాణ్ స్పీచ్‌కు మెగాస్టార్ ఫిదా..



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రియమైన నా తమ్ముడు పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపోయాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలానే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

**హాట్ టాపిక్‌గా పవన్ స్పీచ్ :** గురువారం పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో జనసైనికులు, పవన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన స్పీచ్, మాట్లాడిన కొన్ని విషయాలు రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. స్పీచ్ మొదట్లోనే పవన్ కల్యాణ్ తెలంగాణ గురించి మాట్లాడారు. ఆంధ్ర గడ్డ మీద జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అంటూ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు ఆంజనేయ స్వామి దీవెనలు, నా అభిమానుల దీవెనలే. జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ. నాకు గద్దర్ అంటే అభిమానం. నేను దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యాను. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా అనే మాటు నిజం చేశాం అని అన్నారు.

## పెద్దిరెడ్డి ఆగడాలను సహించం: పల్లా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పుంగనూరులో జరిగిన టీడీపీ నేత రామకృష్ణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ అమానవీయ ఘటన పుంగనూరులో వైసీపీ అరాచకాలకు నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదని మండిపడ్డారు. భయభ్రాంతులతో తన ఆధిపత్యాన్ని కొనసాగించాలనే పెద్దిరెడ్డి ఆగడాలను సహించమన్నారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇలాంటి హత్య రాజకీయాలను కూకటివేళ్లతో పెకిలించివేస్తుందని తెలిపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.అటు కర్నూలులోనూ టీడీపీ నేత సంజన్న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లాలోని శరీన్‌నగర్‌కు చెందిన సంజన్నను కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చంపారు. దుండగుల దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడ్డాడు.

# ఆపరేషన్ చేయూత పట్ల మావోయిస్టుల ఆకర్షణ

- 64 మంది మావోయిస్టుల లొంగుబాటు
- లొంగిపోయిన మావోలకి రూ.16 లక్షల అందజేత
- వివరాలు వెల్లడించిన మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి





కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్ : నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలతో సహా దళసభ్యులందరూ ఆయుధాలను వీడి స్వచ్ఛందంగా లొంగిపోవాలని మల్టీ జోన్–1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. హేమచంద్రాపురంలోని జిల్లా సాయుధదళ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 64 మంది సభ్యులు లొంగిపోయారని తెలిపారు. ఈ సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట 122 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన 64 మంది సభ్యుల్లో ఒక ఏసీఎంతో పాటు 16 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారన్నారు. వీరందరూ భద్రాద్రి జిల్లా సరిహద్దు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన బీజాపూర్, సుక్మా జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిగా గురించామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్, 141 బెటాలియన్, అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పాటు ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని లొంగిపోతున్నారని వివరించారు. లొంగిపోయిన వారిలో ఒకరు ఏసీఎం, పార్టీ సభ్యులు 10 మంది, పీఆర్సీ కమిటీ సభ్యులు తొమ్మిది మంది, ఆర్పీసీ మిలీషియా సభ్యులు 19 మంది, పీఆర్సీ డీఏకెఎంఎస్ సభ్యులు 11 మంది, పీఆర్సీ సీఎన్ఎం సభ్యులు ఆరుగురు, పీఆర్సీ జీఆర్డీ సభ్యులు ఎనిమిది మంది ఉన్నారని తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున 16 లక్షల రూపాయలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ -1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ చేయుత కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టుల లొంగుబాటు, పునరావసం, ఆర్థిక చేయూత వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పెద్ద ఎత్తున మావోయిస్టు పార్టీ దళ సభ్యులు లొంగిపోతున్నారని తెలిపారు. రోజురోజుకీ మావోయిస్టుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో తమకున్న సమాచారం ప్రకారం 19 మంది సభ్యులు ఉంటే అందులో 11 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామని వివరించారు. వారందరూ అజ్ఞాతంలో ఉండి ఆయుధాలతో ఏమీ సాధించలేరని జనజీవన స్రవంతిలోకి రావాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాత్ కుమార్ సింగ్, సీఆర్పీఎఫ్ కమాండెంట్ 141 బెటాలియన్ రీతేష్ ఠాకూర్, ప్రీత, 81 బెటాలియన్ సీఆర్పీఎఫ్ కమాండెంట్ రాజేష్ దోగ్రా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాశయాలను పరిరక్షిస్తాం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: న్యాయమైన వాటా కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుగుణంగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం తోడ్పాటు నందించిందని ఆయన మండిపడ్డారు. కృష్ణా జలాల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాటి బి.ఆర్.ఎస్ పాలకులు పూర్తిగా సహకరించారని,811 టి.యం.సి ల నీటిలో ఆంధ్రప్రదేశ్ కు 511 టి.యం.సి లు తెలంగాణా కు 299 టి.యం.సి లను కేటాయించిన రోజునే బి.ఆర్.ఎస్ నిర్వాహకం బట్ట బయలు అయిందని ఆయన ఎద్దేవా చేశారు.

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
ANANTHAPURAMU-515002. (A.P.) INDIA

**XIV CONVOCATION NOTIFICATION**

The XIV Convocation of Jawaharlal Nehru Technological University Anantapur, Ananthapuramu is tentatively scheduled in the month of April/May, 2025. All UG, PG and Ph.D. Candidates who are qualified for the award of degree during the Academic year 2023-24 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in/originaldegree) on or before **15-04-2025.** Only Ph.D. Awardees and Gold Medalists will receive the degrees on the dais and others will receive their degrees through registered Post/Courier. Further details can be seen in the web site: www.jntua.ac.in under Examinations section.
Date: 15-03-2025 Sd/- REGISTRAR

# అభివృద్ధి, సంక్షేమం.. మా ప్రభుత్వానికి రెండు కళ్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రూ.75 లక్షలతో పెద్దగువ్వలపల్లి-కల్లుకుంట బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజ
- రొద్దంలో రూ.5.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- త్వరలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణాలు
- గోకుల షెడ్ల నిర్మాణ పనులు కూడా... ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో,, సూర్య ప్రధాన ప్రతినిధి: అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. కేవలం ఎనిమిది నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుంచి కల్లుకుంట క్రాస్ వరకు రూ.75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామన్నారు. రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్లు 75 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామన్నారు. ఎన్నో ఏళ్ల ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రూ.2.80 కోట్లతో నల్లురు నుంచి కల్లుకుంట బ్రిడ్జి పనుల త్వరలో పూర్తికానున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణం

మండలంలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.కోటీ 20 లక్షలతో నల్లూరు నుంచి దందేపల్లి క్రాస్ వరకు బీటీ రోడ్డు నిర్మించనున్నామన్నారు. రూ.కోటీ 30 లక్షలతో దొడగట్ట నుంచి డీఆర్ కొట్టాల వరకూ మరో బీటీ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశామన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు రెండు కళ్లలా చేపట్టారన్నారు.

DBS

**వేలం ప్రకటన**

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న వ్యక్తిగత రుణ కస్టమర్లు మా పదే పదే రిమైండర్‌ల తర్వాత కూడా వారి రుణ ఖాతాలను పరిష్కరించడంలో విఫలమయ్యారని మరియు అందువల్ల దీనిని **నిరర్థక ఆస్తి** (NPA)గా వర్గీకరించారని తెలియజేయబడింది. బకాయి ఉన్న మొత్తం మరియు NPA తేదీని వివరించే రసీదు బకాయితో కూడిన రిజిస్టర్డ్ లేఖలు ఇప్పటికే బ్యాంకులో వారి రిజిస్టర్డ్ చిరునామాకు పంపబడ్డాయి.
పూర్తి రుణ మొత్తం / గడువు ముగిసిన మొత్తాన్ని **24.03.2025**న లేదా అంతకు ముందు పరిష్కరించకపోతే, కస్టమర్ యొక్క వ్యక్తిగత రుణ సంబంధిత ఆభరణాల రుణ సెక్యూరిటీలను **24.03.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు ప్రాంగణంలో లేదా E-వేలం ప్లాట్‌ఫామ్ https://egold.auctiontiger netలో బహిరంగ వేలం అమ్మకం ద్వారా విక్రయిస్తారు.

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| OD - 96728452 | ఈడె వసంతకుమార్ | MACHILIPATNAM | 31.10 | 31.00 |
| OD - 69624541 | అంద్రాజు రవి వర్మ | SULTANNAGARAM GOLLAPALEM | 84.50 | 78.60 |
| OD - 69624268 | బండ్ల శ్రీనివాస రావు | SULTANNAGARAM GOLLAPALEM | 59.40 | 58.00 |
| OD - 69624639 | ఈడె పద్మావతి | SULTANNAGARAM GOLLAPALEM | 39.60 | 39.60 |
| OD - 69624480 | పడూరి వెంకట దుర్గా | SULTANNAGARAM GOLLAPALEM | 51.30 | 51.00 |
| OD - 69624453 | పడూరి వెంకట దుర్గా | SULTANNAGARAM GOLLAPALEM | 51.60 | 50.60 |
| OD - 69624329 | పడూరి వెంకట దుర్గా | SULTANNAGARAM GOLLAPALEM | 35.10 | 35.00 |
| OD - 69624189 | పరస దినేష్ బాబు | SULTANNAGARAM GOLLAPALEM | 34.60 | 31.20 |
| OD - 69624505 | పినిశెట్టి కొండమ్మ | SULTANNAGARAM GOLLAPALEM | 29.40 | 29.00 |
| OD - 69624408 | రామపురపు మార్తమ్మ | SULTANNAGARAM GOLLAPALEM | 19.70 | 19.70 |
| OD - 69624514 | సుదగాని రామకృష్ణ | SULTANNAGARAM GOLLAPALEM | 16.40 | 15.90 |
| OD - 27328203 | పోతార్లంక వెంకట రమణ | GURUNANAK COLONY, VIJAYAWADA | 174.80 | 147.80 |
| OD - 27328197 | పోతార్లంక వెంకట రమణ | GURUNANAK COLONY, VIJAYAWADA | 186.10 | 178.00 |
| OD - 27328294 | పోతార్లంక వెంకట రమణ | GURUNANAK COLONY, VIJAYAWADA | 267.30 | 247.40 |
| OD - 27328285 | వెంకటేశ్వర రావు విన్నకోట | GURUNANAK COLONY, VIJAYAWADA | 87.40 | 85.50 |
| OD - 48227007 | అచ్చి అంజి బాబు | NANDIGAMA | 24.70 | 24.70 |
| OD - 48227292 | బండారు సౌజన్య | NANDIGAMA | 52.60 | 47.60 |
| OD - 48226549 | మహబూబ్ భాషా షేక్ | NANDIGAMA | 45.40 | 39.80 |
| OD - 48226415 | షేక్ జానీ పాషా | NANDIGAMA | 41.00 | 40.60 |
| OD - 48227256 | షేక్ నాగులు మీరా | NANDIGAMA | 22.10 | 22.00 |

తేది : 14.03.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ సి ంగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

### రాబోయే మూడు నెలల్లో వంద గ్రామాల్లో

# వంద శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మిషన్స్




ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి :: మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు తీసుకువస్తున్నాయి. మహిళ విద్యార్థులు వాటిని ఉపయోగించుకుని ఎంటర్ ప్రెన్యూర్స్ గా ముందడుగు వేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర–2047 విజన్ కి విద్యార్థులే టార్చ్ బేరర్స్. ఎపికి ఎన్నో సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలు, సర్వీస్ ఇండస్ట్రీలు రాబోతున్నాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మెరీస్ స్టెల్లా కాలేజీలో మార్పు ట్రస్ట్, స్టెల్లా కాలేజీ లోని మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపికేశినేని శివనాథ్ (చిన్ని) కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కూన రాంజీతో కలిసి హాజరయ్యారు. ఈ కాలేజీలో విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఇన్ఫర్మేషన్ కార్నర్ సెంటర్ ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అలాగే మార్పు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టెల్లా కాలేజీ విద్యార్థులు మహిళ సమస్యలపై సర్వే ద్వారా ఇంటర్న్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోషల్ రెస్పాన్స్ బులిటీతో పలు సేవలు చేసిన వారిని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సత్కరించారు. ఇక ఋతుస్రావం పరిశుభ్రత, బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం ఒత్తిడి పై ఇంటర్న్ షిప్ చేసి ప్రజెంటేషన్ ఇచ్చిన విద్యార్థులు జి.పవిత్ర, ఐశ్వర్యమణి, శ్రీనిధిలను ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. చైల్డ్ మ్యారేజ్ విషయంలో ఆరవ ప్లేస్ లో వుందని విద్యార్థులు ప్రజెంటేషన్ లో తెలిపిన అంశంపై ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో వెనకబడిన రూరల్ గ్రామాల్లో ఋతుస్రావం పరిశుభ్రత పై మహిళలకు అవగాహన కల్పించేందుకు మార్పు ట్రస్ట్ తో కలిసి పనిచేశామన్నారు. అతి తక్కువ ధరకే శానిటరీ ప్యాడ్స్ ఇచ్చే విధంగా స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళ ఎంటర్ ప్రెన్యూర్స్ తో రూరల్ నియోజకవర్గాలైన నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం లో శానిటరీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నాలుగు నియోజకవర్గాల్లో వంద గ్రామాల్లో వంద వెండింగ్ మిషన్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఇందుకోసం మూడు నెలలుగా కృషి చేస్తున్నామని పనులన్నీ ఆఖరిదశలో వున్నాయి... మే నెలకల్లా వెండింగ్ మెషీన్లు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు.స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళ పారిశ్రామిక వేత్తలతో ఈ ప్యాడ్స్ తయారీ చేయించి వాళ్లకి పడిన ధరకే అవి అమ్మే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెండింగ్ మిషన్స్ కోసం సి.ఎస్.ఆర్ యాక్టివిటీ కింద తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందన్నారు. మరో రెండు నెలల్లో రూరల్ గ్రామాల్లో ఈ వెండింగ్ మిషన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రెగ్నెంట్ లేడీస్ కి హెల్త్ కేర్ తో పాటు డైట్ అందించే విధంగా మార్పు ట్రస్ట్ డైరెక్టర్ సూజీతో కలిసి వర్క్ చేస్తున్నాము.రెండు మూడు నెలల్లో ఈ వర్క్ కంప్లీట్ అవుతుందని తెలిపారు. విజయవాడ మెప్మా లో లక్ష 40 వేలా మంది మహిళలు సభ్యులుగా వున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకునేందుకు వీలుగా కలెక్టర్ తో మాట్లాడి స్టాల్స్ ఏర్పాటు చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజెంట్ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురి అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను గుర్తించింది. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని. జాబ్ కెరియర్ లో ఎదుగుదల మార్కులను బట్టి కాదు....కమ్యూనికేషన్ స్కిల్స్ ను బట్టి వుంటుందన్నారు. విద్యార్థులు చాలా అవకాశాలు రానున్నాయి... ఆంధ్రప్రదేశ్ కి ఎన్నో సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలు ఎపి కి రాబోతున్నాయి.. ఎన్నో సర్వీస్ ఇండస్ట్రీలు అమరావతికి రాబోతున్నాయి.వీటిని ఉపయోగించుకోవాలన్నారు. ఉద్యోగం చేస్తూనే యువతులు ఇండివిడ్యువల్ ఎంటర్ ప్రెన్యూర్ గా ముందడుగు వేయాలన్నారు. డిగ్రీ ఫైనలియర్ లో ఎంటర్ ప్రెన్యూర్ ఏ విధంగా తయారు కావాలనే అంశం పై కాలేజీలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని రంగాల్లో మగవారితో పోటీపడుతున్న మహిళలు పాత ఆలోచనలు పక్కన పెట్టి కలిసి కట్టుగా ఎంటర్ ప్రెన్యూర్స్ గా రాణించాలి...సొంత కాళ్ల మీద నిలబడి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. విద్యార్థుల కోసం, నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోమ్ కూడా ఇవ్వబోతుంది. దీని కూడా ఉపయోగించుకోవాలన్నారు. అలాగే మూలపాడు క్రికెట్ స్టేడియంలో లేడీ క్రికెట్ అకాడమీ రాబోతుందని తెలిపారు. ఐపిఎల్ లాగానే రాష్ట్రంలో ఎపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు నిర్వహిస్తామని, వుమెన్ ఎపిఎల్ కూడా కండక్ట్ చేయబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళాభివృద్ధి కోసం కట్టుబడి వున్నారని తెలిపారు. సభా అనంతరం సోషల్ రెస్పాన్స్ బులిటీతో పలు సేవలు అందించిన మహిళా పోలీస్ అకవరపు రాధ, గుప్పెడు బియ్యం అనూష, వర్ధి పవన్ కుమార్, డాక్టర్ నూరి పర్వీన్, డాక్టర్ మనోహరి, అంగన్ వాడీ వర్కర్స్ యల్లా రవి, బి.భారతి, బి.చైతన్య, ఎమ్.సుగంధకుమారి, రేఖ లను ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ డాక్టర్ సిస్టర్ లీనా క్వాడ్రాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జెస్సింతా క్వాడ్రాస్, మార్పు ట్రస్ట్ చైర్మన్ సూజీ, మార్పు ట్రస్టీ సాధిక్, హైకోర్ట్ లాయర్ డి.అనుమప లతోపాటు స్టెల్లా కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
16 మార్చి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ముంబై ఈ మధ్య వార్తల్లో ఎక్కువ కనిపిస్తున్న,వినిపిస్తున్న పేరు. నగరాభివృద్ధికి ముంబై అనుసరిస్తున్న మార్గాలను గురించి చర్చించేందుకు తాజాగా ఆంధ్రా మంత్రి నారాయణ బృందం ముంబై కూడా వెళ్లింది.ఇప్పటికే అనేక భారత రాష్ట్రాలు ముంబై మోడల్ ను పాటించాలన్న లక్ష్యాన్ని కూడా పెట్టుకున్నాయి. కేవలం నగరీకరణ విషయంలోనే,సౌకర్యాలలోనే కాదు ఆఖరికి కోవిడ్ సమయంలో కూడా ఆక్సిజన్ సరఫరా విషయంలో ముంబై ప్రభుత్వం చేపట్టిన చర్యలను అత్యున్నత న్యాయస్థానం మెచ్చుకుంది కూడా. ఈ సందర్భంలో ముంబై మోడల్ ను దేశం అంతటా పాటించాల్సిన అవసరం ఉంది.

భారతదేశంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరాలలో ఒకటిగా, దేశ ఆర్థిక రాజధానిగా విశేష ప్రాధాన్యత ఉన్న రాష్ట్రం ముంబై. అరేబియా సముద్ర తీరంలో విస్తరించిన ఈ నగరం, వాణిజ్య, ఆర్థిక, వినోద రంగాల్లో భారతదేశాన్ని నడిపించే కీలక కేంద్రంగా ఉంది.ముంబై అంటే ఎప్పటి నుండో ఎందరికో ఒక స్వప్న నగరం. ప్రతి రోజు లక్షలాది మంది ప్రజలు ఉద్యోగావకాశాల కోసం ముంబైకి తరలివస్తారు. పరిశ్రమలు, బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్, ఫిల్మ్ ఇండస్ట్రీ, రియల్ ఎస్టేట్ రంగాలలో ముఖ్య హబ్ గా ముంబైదే. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మార్కెట్లు. ఎన్నో ప్రముఖ బ్యాంకులు, కార్పొరేట్ కంపెనీల ప్రధాన కార్యాలయాలు కూడా ముంబైలోనే ఉన్నాయి. ఇక రవాణా విషయానికి వస్తే, ముంబై రవాణా వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమమైనదిగా పరిగణించబడుతుంది. మెట్రో, మోనోరైల్, లోకల్ ట్రైన్స్, బస్సులు, ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు నగరాన్ని రవాణా పరంగా అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచేలా చేస్తుంది.

ముంబై ఇలా ఎదిగిన క్రమాన్ని గమనిస్తే స్వాతంత్ర్యం తరువాత, ముంబై దేశీయ, అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందింది. 1950ల్లో టెక్స్టైల్ పరిశ్రమ ఉద్య

## ముంబై మోడల్- నేషనల్ మోడల్

తంగా అభివృద్ధి చెందింది, కానీ 1980లలో ఈ రంగం క్రమంగా క్షీణించింది. భారత్‌లో అత్యధికంగా బ్యాంకింగ్ సేవలు అందించే నగరంగా గుర్తింపు పొందింది.ఇది 1950 - 1980 మధ్య ముంబై ప్రగతి చిత్రం. ఇక 1980-2000 దశకాలు వస్తే,ఈ సమయంలో రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం మొదలయ్యాయి.ముంబైలో భారీగా అపార్ట్మెంట్ కల్చర్ పెరిగింది.1990లలో భారతదేశ ఆర్థిక సంస్కరణల తరువాత, విదేశీ పెట్టుబడులు పెరిగాయి.గత పాతికేళ్ల విషయానికి వస్తే, మెట్రో, మోనోరైల్, బాంద్రా-వర్లీ సీ లింక్, ముంబై-ట్రాన్స్ హార్బర్ లింక్ వంటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందాయి.ఐటీ, ఫైనాన్స్, ఎంటర్టైన్మెంట్ రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయి.రియల్ ఎస్టేట్ పెరుగుదలతో నగరం విస్తరించింది.

మెట్రో రైలు వ్యవస్థ, రైల్వే నెట్ వర్క్, రహదారుల విస్తరణ, బృహన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ బస్ సేవలు ముంబై ప్రగతి చిత్రంలో ముఖ్య పాత్ర పోషించాయి. ముంబై మెట్రో 2014లో ప్రారంభమైంది. ప్రస్తుతం పలు మెట్రో మార్గాలు నిర్మాణంలో ఉన్నాయి. మెట్రో ద్వారా ట్రాఫిక్ తగ్గి, వేగవంతమైన ప్రయాణ అవకాశాలు లభిస్తున్నాయి. ముంబై లోకల్ ట్రైన్ వ్యవస్థ ఈ నగరానికి వెన్నెముకలా ఉంది. రోజుకు 70 లక్షల మందికి పైగా ప్రయాణికులు దీన్ని ఉపయోగిస్తున్నారు. వెస్టర్న్, సెంట్రల్, హార్బర్ లైన్లు మెరుగైన కనెక్టివిటీ అందిస్తున్నాయి. ముంబైలో ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించబడ్డాయి. బాంద్రా-వర్లీ సీ లింక్, కోస్టల్ రోడ్ ప్రాజెక్టులు మెరుగైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. బృహన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ బస్సులు నగర ప్రయాణానికి ప్రధాన మూలం. ఈ-బస్సుల విస్తరణతో పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటి వల్లే పెట్టుబడిదారుల దృష్టిని కూడా ముంబై ఆకర్షించగలిగింది.

ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. స్టార్ట్అప్స్, బ్లూ చిప్ కంపెనీలు ఇక్కడ ప్రాముఖ్యత సాధిస్తున్నాయి. ముంబై రియల్ ఎస్టేట్ రంగం పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారింది. ప్రధానంగా బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ , నరీమన్ పోయింట్ వంటి ప్రాంతాల్లో పెద్ద స్థాయి ప్రాజెక్టులు జరుగుతున్నాయి. విదేశీ సంస్థలు ముంబైలో తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. టెక్నాలజీ, ఫైనాన్స్, మీడియా రంగాల్లో భారీ పెట్టుబడులు పెరుగుతున్నాయి.

ఈ స్థాయి ప్రగతిని సాధించడానికి ముంబైకి కూడా అనేక అవరోధాలు ఎదురయ్యాయి. రవాణా సమస్యలు, జనాభా పెరుగుదల, మౌలిక వసతుల కొరత, కాలుష్యం, ఆర్థిక అసమతుల్యత వంటి అనేక అంశాలు అనేకసార్లు అభివృద్ధికి ఆటంకంగా మారాయి. ముంబై భారతదేశంలో అత్యధిక జనాభా గల నగరాలలో ఒకటి.నగర విస్తీర్ణం పరిమితం కావడంతో, గణనీయమైన జనాభా పెరుగుదల వల్ల వసతి సమస్యలు ఏర్పడ్డాయి. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతుండటంతో ట్రాఫిక్ కూడా పెరుగుతూనే ఉండేది. రోడ్ల మరమ్మతులు సకాలంలో జరగకపోవడం, అధిక వర్షాలతో రోడ్లు దెబ్బతినడం సమస్యలుగా మారాయి. జనాభా పెరుగుదలతో తాగునీటి అవసరాలు కూడా పెరిగాయి.ప్రతి సంవత్సరం వేసవిలో తాగునీటి కొరత సమస్య తీవ్రంగా ఉండేది. మురుగు నీటి శుద్ధి కూడా సవాలుగానే నిలిచింది. వీటిని ముంబై కొంతమేరకు అధిగమించింది,మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే అది గొప్ప విజయమే.

ఇప్పుడు కూడా ముంబై-ట్రాన్స్ హార్బర్ లింక్ ద్వారా మెరుగైన కనెక్టివిటీ,గోరేగావ్-ములుండ్ లింక్ రోడ్ ప్రాజెక్ట్,అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ,గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటి భవిష్య ప్రణాళికలతో ముంబై ముందుకు దూసుకుపోతూనే ఉంది.

మెట్రో ప్రాజెక్టులు నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. ముంబైలోని ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మించిన బాంద్రా-వర్లీ సీ లింక్ ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటూ ఉంది. ఇది సముద్రంపై నిర్మించిన భారతదేశపు అతి పొడవైన వంతెనల్లో ఒకటి. ఇక ముంబై-ట్రాన్స్ హార్బర్ లింక్ పూర్తయిన తర్వాత భారతదేశంలోనే అతి పొడవైన సముద్ర వంతెనగా నిలుస్తుంది.నవీ ముంబైతో ముంబై ప్రధాన నగరాన్ని అనుసంధానిస్తుంది.

ఇక ముంబైను మిగిలిన రాష్ట్రాలు ఎలా మోడల్ గా తీసుకోవచ్చు అన్న విషయాన్ని గమనిస్తే, ముంబై స్టార్ట్అప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తూ, యువ పారిశ్రామికవేత్తలకు అవకాశాలను అందిస్తోంది.ఇతర రాష్ట్రాలు స్టార్ట్అప్ హబ్‌లను అభివృద్ధి చేసి, ఉద్యోగ అవకాశాలను పెంచాలి.ముంబై వ్యాపార స్నేహపూర్వక విధానాలు, విధాన పరమైన స్థిరత్వం వల్ల పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.ఇతర రాష్ట్రాలు ముంబై మాదిరిగా పారిశ్రామిక పార్కులు, స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్ ) లను అభివృద్ధి చేయాలి. ముంబై మెట్రో వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతోంది.ఇతర నగరాలు కూడా సమర్థవంతమైన మెట్రో ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి. ఇతర రాష్ట్రాలు ట్రాఫిక్ నియంత్రణ కోసం సముద్ర వంతెనలు, ఫ్లైఓవర్‌లను అభివృద్ధి చేయాలి. ముంబై స్మార్ట్ సిటీ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఆధునిక మౌలిక వసతులు అందిస్తోంది.ఇతర రాష్ట్రాలు సాంకేతికత ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించాలి. ముంబై ఆర్థిక రాజధానిగా, ఐటీ, ఫైనాన్స్ రంగాల్లో ముందంజలో ఉంది.ఇతర నగరాలు కూడా ఐటీ హబ్‌లను అభివృద్ధి చేయాలి. ముంబై సాంకేతికతను స్వీకరించడంలో వేగంగా ముందుకు సాగుతోంది.ఇతర రాష్ట్రాలు సాంకేతిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ముంబైలో టాటా మెమోరియల్ హాస్పిటల్, లీలావతి వంటి అత్యుత్తమ ఆసుపత్రులు ఉన్నాయి .ఇతర రాష్ట్రాలు ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరించాలి.ఈ రకమైన కార్యాచరణతో ముంబై నేషనల్ మోడల్ గా మారితే భారత దేశంలోనిమిగిలిన రాష్ట్రాలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలు సాధించడానికి ఎక్కువ కాలం పట్టదు.

# తైవాన్ మరో ఉక్రెయిన్ కాబోతుందా?

- తైవాన్ కు మద్దతు ఇచ్చే దేశాలతో సంబంధాలను నిర్దాక్షిణ్యంగా తెంచుకుంటుంది చైనా
- చిప్స్ టెక్నాలజీతో అమెరికా సూపర్ పవర్ ఇమేజ్ ను తను దక్కించుకోవాలన్నదే చైనా లక్ష్యం
- అమెరికా, చైనా ల మధ్య తైవాన్ మరో ఉక్రెయిన్ కాబోతుందా?
- అమెరికా నిజంగా తైవాన్ కోసం నిలబడుతుందా?
- తైవాన్ మీద ఆధిపత్యంతో సూపర్ పవర్ గా ఎదిగే అవకాశాన్ని కోల్పోకుండా ఉండటానికి డ్రాగన్ ఎంతవరకు వెళ్తుంది?

తేజస్వి
హైదరాబాద్



తైవాన్ ఒక చిన్న ద్వీప దేశం. ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకోవాలని, సూపర్ పవర్ గా ఎదగడానికి ఎటువంటి వ్యూహాలు పన్నడానికి అయినా వెనుకాడని చైనా హస్తగతం చేసుకునేందుకు టార్గెట్ చేసుకున్న దేశం తైవాన్. ప్రజాస్వామ్య దేశంగా ఎప్పటినుండో కొనసాగుతూ ఉన్న తైవాన్ ను అవసరమైతే బలప్రయోగం చేసి అయినా సొంతం చేసుకుంటామని చైనా ప్రకటించింది కూడా. అయినా తన మనుగడ కోసం ఎంతో బలమైన యుద్ధాన్నే చేస్తున్న దేశం తైవాన్. సాంకేతికంగా తైవాన్ కు ఉన్న బలమైన ఆయుధం సెమీకండక్టర్ల తయారీలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండటం. మన నిత్య జీవితంలో ఉండే ప్రతి ఎలక్ట్రానిక్ పరికరం నుండి డ్రోన్ల వరకూ కూడా చిప్స్ ఉండాల్సిందే. ఈ విషయంలో మాత్రం ఇప్పటి వరకు తైవాన్ తో గెలిచిన దేశం లేదు. తైవాన్ తన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ఈ సాంకేతికతను కూడా ఒక ముఖ్యమైన అస్త్రంగా ఇన్నాళ్ళు నిలుపుకుంటూ వచ్చింది. కానీ ఇప్పుడు ట్రంప్ కన్ను తైవాన్ మీద కూడా పడింది. తైవాన్ లో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సెమికండక్టర్ల ఉత్పత్తి సంస్థగా ఉన్న తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చురింగ్ కంపెనీ టిఎస్ ఎం సి తో అమెరికా 100 బిలియన్ల పెట్టుబడి పెట్టించే దిశగా ఒప్పించడం తైవాన్ రాజకీయాలను ఇప్పుడు వేడెక్కించింది. దీని వల్ల ఇక సెమీకండక్టర్లు తైవాన్ లో కాక అమెరికాలోనే ఉత్పత్తి అవుతాయి, అలాగే విదేశా లకు ఎగుమతి కూడా అక్కడి నుండే జరుగుతుంది. చిప్ ల ఉత్పత్తిలో దీని వల్ల తైవాన్ ప్రాధాన్యం తగ్గిపోతుంది. దీని వల్ల చైనా నుండి పొంచి ఉన్న ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి, తన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఉన్న అతి బలమైన ఆయుధాన్ని తైవాన్ కోల్పోయినట్టే.

ప్రపంచంలో అమెరికాను పక్కకు తోసి సూపర్ పవర్ గా ఎదగడానికి చైనా ఎప్పటినుండో ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇప్పుడు టెక్నాలజీ యుగంలో ఎలక్ట్రానిక్ పరికరాల్లో వాడే చిప్స్ మీద సంపూర్ణ ఆధిపత్యం అంటేబీ చిప్ ల తయారీ మొదలుకుని వనరులు,నెట్ వర్క్, సరఫరా మీద నియంత్రణ సాధించిన దేశం భవిష్యత్తులో కొత్త సూపర్ పవర్ గా నిలబడుతుంది. ఇప్పటికే దీని కోసం పోరు అమెరికా,చైనా మధ్య నడుస్తూనే ఉంది.

చైనాకు,తైవాన్ మధ్య జరుగుతున్న గొడవ ఈనాటిది కాదు. 1949 లో కమ్యునిస్టులు విజయం సాధించిన తర్వాత,అప్పుడు దేశపాలకుడిగా ఉన్న చియాంగ్ కై షేక్ మావోయిస్ట్ లకు భయపడి తైవాన్ లోనే ఉన్నాడు. అప్పటికే తైవాన్ ఒక స్వాతంత్ర్య దేశంగా ఉంటూ వచ్చింది. కానీ చైనా ఎప్పుడు తైవాన్ తమ దేశంలో ఒక భాగమని,తైవాన్‌ను ఒక స్వాతంత్ర్య దేశంగా ప్రపంచం చూడకూడ దని ప్రపంచ దేశాల మీద రుద్దుతునే ఉంది. తైవాన్‌కు సహకరించిన దేశాలతో చైనా ఏ మొహమాటాలు లేకుండా శత్రుత్వాన్ని కూడా పెంచుకుంటూ వస్తూ ఉంది. గతంలో లిథువేనియా తైవాన్ కు దౌత్య కార్యాలయానికి అనుమతి ఇచ్చింది. దీనికి ప్రతీకార చర్యగా చైనా ఆ దేశంతో సంబంధాలు తెంచుకుంది. అందుకే ఎన్నో దేశాలు రహస్యంగానే తప్ప ప్రత్యక్షంగా మాత్రం తైవాన్ కు మద్దతు ఇవ్వడం లేదు. ఇక అమెరికా విషయానికి వస్తే 1979 లో చైనాతో అమెరికా దౌత్య సంబంధాలు ఏర్పడటం వల్ల అంతకుముందు వరకు తైవాన్ కు మిత్ర దేశంగా ఉన్నప్పటికీ అప్పటి నుండి తన డైరెక్షన్ ను మార్చే సింది. అయినా అధికారికంగా చైనాతో ఒప్పందాలతో, అనధికారికంగా తైవాన్ తో రహస్య ఒప్పందాలను అమెరికా కొనసాగిస్తూనే ఉంది.ఒక పక్క అమెరికా సూపర్ పవర్ కావడంతో మిగిలిన దేశాల కంటే భిన్నంగా కొంత సుతిమెత్తగానే ఇన్నాళ్ళు చైనా వ్యవహరిస్తూ వచ్చింది. చైనా వ్యతిరేక దేశాలన్నీ తైవాన్ కి సహకారం అందిస్తూనే ఉన్నాబీ అమెరికా మాత్రం తైవాన్ కు పెద్ద సపోర్ట్ సిస్టం.ప్రపంచాన్ని పాలించే చిప్ టెక్నాలజీ తన గుప్పిట్లో పెట్టుకున్నందువల్లాబీ అలాగే చైనా ఎప్పుడూ అమెరికాకు ప్రత్యర్థి కనుక దానికి చెక్ పెట్టడానికిబీ ఈ రెండు ముఖ్య కారణాలే అమెరికాను ఎప్పుడు తైవాన్ కు సానుకూలంగా ఉండేలా చేశాయి.

ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఒక వ్యాపారస్తుడు తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించినట్టు అన్నిటిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. ఈ ఆక్రమణ కాంక్ష కెనడా,పనామా కాలువ, గ్రీన్ ల్యాండ్, మెక్సికో లాంటి వాటి పట్ల ట్రంప్ వైఖరితో స్పష్టం అయ్యింది. తైవాన్ సాంకేతికత మీద కన్నేసిన ట్రంప్ దీనికి ముం దుగానే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఎందు కంటే "తైవాన్ స్వాతంత్ర్యానికి మేము మద్దతు ఇవ్వం"అన్న స్టేట్మెంట్ అమెరికా విదేశాంగ వెబ్ సైట్ లో ట్రంప్ అధికారంలోకి రాక ముందు వరకు ఉండేది. దాన్ని ట్రంప్ అధికారంలోకి వచ్చాక తొల గించారు. దీని గురించి అమెరికా చైనా ఆగ్రహానికి గురైనా అమె రికా లెక్క చేయలేదు.అంటే ముందు నుండే చైనా మీద గెలవడానికి తైవాన్‌ను మంచి చేసుకోబోతున్న ప్రణాళిక ఈ స్టేట్మెంట్ తొలగిం పుతో స్పష్టం అయ్యింది. అమెరికా లాంటి దేశం ముందుకొచ్చి తైవాన్ కు మద్దతునిస్తే తప్పక తైవాన్ కు మద్దతుగా ఎన్నో దేశాలు కూడా ఇక నుండి ప్రత్యక్షంగానే ఇచ్చే అవకాశం ఉంది.

'తైవాన్ ను చైనా నుండి కాపాడుతున్నందుకు ఈ పెట్టుబడి పేరుతో పరిహారం చెల్లిస్తున్నారని, టిఎస్ ఎం ఎస్ ను అమెరికాకు అమ్మేస్తున్నారని, దీని వల్ల జాతీయ భద్రతా సంక్షోభం తలెత్తుతుందని', తైవాన్ మాజి అధ్యక్షుడు మా యింగ్ %-%జియూ ఆరోపణలు చేసారు. ఇంకో పక్క 'ఈ రోజు ఉక్రెయిన్,రేపు తైవాన్'అన్న అనిశ్చితి వ్యాఖ్యలు కూడా ఈ మధ్య తైవాన్ నుండి వినిపిస్తూనే ఉన్నాయి.

మొదట తైవాన్ నుండి సూపర్ పవర్ గా ఎదిగేందుకు ఉపయోగపడే సాంకేతికతను సొంతం చేసుకున్నాక,అమెరికా నిజంగా తైవాన్ కోసం నిలబడుతుందా?తైవాన్ మీద ఆధిపత్యంతో సూపర్ పవర్ గా ఎదిగే అవకాశాన్ని కోల్పోకుండా ఉండటానికి డ్రాగన్ ఎంతవరకు వెళ్తుంది? ఒకవేళ ఈ పరిస్థితి చివరకు తైవాన్ ను నేటి ఉక్రెయిన్ పరిస్థితిలో నిలబెడితే ప్రపంచం ఎంత అల్లకల్లోలం అవుతుంది?


బలవంతుల మధ్య నలిగేది బలహీనులే.అటూ చైనా,ఇటు అమెరికా దేశాలు బాగానే ఉన్నా, చివరకు చితికిపోయేది తైవాన్ అన్నది మాత్రం కాదనలేని సత్యం. తైవాన్ తో పెట్టుబడి పెట్టించడం ట్రంప్ మొదటి అడుగే. మొదట వెబ్ సైట్ నుండి వ్యాఖ్యను తొలగించడం, ఇప్పుడు ప్రత్యక్షంగా తైవాన్ కు మద్దతు ఇస్తున్న సంకేతాన్ని పంపించడాన్ని చైనా ఎలా అర్థం చేసుకుంటుంది? ఒక పక్క ఇప్పటికే చైనా పై టారిఫ్ ల విషయంలో కూడా ట్రంప్ తగ్గలేదు. ఒక పక్క ప్రపంచం మీద ట్రేడ్ వార్ చేస్తూ, ఇంకో పక్క చైనాను కవ్విస్తూ తైవాన్ ను ముందుకు తీసుకురావడంబీ ఇవన్నీ కేవలం తైవాన్ నే కాక ప్రపంచాన్నే ఎలాప్రభావితం చేస్తాయో అన్నది కలవరపరిచే విషయం.

తైవాన్ ముందున్నది మాత్రం గడ్డు కాలమే. స్నేహం-వైరం అన్న తేడా లేకుండా కేవలం ఒక వ్యాపారిగా ఆలోచిస్తూ తనకు తోచిన దాన్నే అమలు చేసే ట్రంప్ చేతికి తమ దేశపు సూపర్ పవర్ అస్త్రాన్ని అందించడమే. ఈ అస్త్రాన్ని ట్రంప్ వాడే తీరే ఇప్పుడు భయపెడు తున్న అంశం. ముఖ్యంగా అవకాశం కోసం ఎదురు చూస్తున్న చైనా ఈ విషయం పట్ల అమెరికాతో ప్రత్యక్షంగా తలపడకపోయినా, తైవాన్ ను మాత్రం ఇరకాటంలో పెట్టడం ఖాయం. ఇన్నాళ్ళు చైనా లాంటి బలమైన దేశంతో తలపడ్డ తైవాన్ ఇప్పటి నుండి ఎలా మారుతుందో,రష్యా మార్గంలోనే చైనా కూడా నడుస్తుందా లేక ప్రత్యామ్నాయ వ్యూహాలతో అమెరికా,తైవాన్ లను ఎదుర్కుంటు0దా అన్నది వేచి చూడాల్సిందే!

# సమాఖ్యవాద భారత్ లో హిందీ ఐశ్చికం కావాలి!

- త్రిభాషా సూత్రంతోనే భారతీయుల అభివృద్ధి
- ప్రపంచ భాషగా పరిణతి చెందిన ఇంగ్లీష్ తప్పని సరి
- ఉత్తరాదిన మనగలగాలంటే హిందీ నేర్చుకు తీరాల్సిందే
- అయితే స్థానిక భాషలను కించరిచేలా చూడటం తగనిది
- 1965లోనే హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడులో ఉద్యమం

మేరుగు రాజయ్య
9441440791




బ్రిటిష్ వలస పాలకులు థామస్ బాంబింగ్టన్ మెకాలే రూపొందించిన "ది ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ అక్ట్ 1835 ఫిబ్రవరి 2 న ప్రవేశపెట్టారు. దానితో భారతదేశంలో వాడుకలో ఉన్న సంస్కృతం, పర్షియన్ భాషలు కేవలం సాహిత్య ప్రచురణలకు పరిమితమైనవి.ఇంగ్లీష్ మాత్రం బోధన భాషగా, పాలన భాషగా,న్యాయ పాలన భాషగా ఇంగ్లీష్ పరివ్యాప్తం అయింది.వలస పాలనలో 112 ఏండ్లు, స్వాతంత్ర్య భారతంలో 78 ఏండ్లు గడుస్తున్నప్పటికి ఇంగ్లీష్ భాష ఉన్నత విద్యావంతులకే పరిమితం అయింది.కాని విజ్ఞాన సముపార్జనకు,ఉపాధి అవకాశాలకు ప్రపంచ భాషగా పరిణతి చెందింది.

భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ అధికరణం 344(1) మరియు 351 ప్రకారంగా 1950లో 14 మాతృభాషలకు గుర్తింపును ఇచ్చారు.తదుపరి రాజ్యాంగ సవరణల ద్వారా 22 రాష్ట్ర భాషలకు గుర్తింపు నిచ్చారు.2011 భాషా జనాభా లెక్కల ప్రకారంగా భారతదేశంలో 19,500 కంటే ఎక్కువ భాషల్లో,మాండలికాల్లో మాట్లాడే ప్రజలు ఉన్నారని 2018 లో వెల్లడైంది. బహుశా ప్రపంచంలోనే ఇన్ని భాషలలో మాట్లాడుకునే ప్రజలు ఏదేశంలో ఉండరంటే అతిశయోక్తి కాదు.ఇక విద్యావిధానం గురించి కొఠారీ కమీషన్ 1964౹1966 లో అధ్యయనం చేసి రూపొందించిన మొదటి జాతీయ విద్యా విధానం1968లో ""త్రిభాషా సూత్రాన్ని పాటించాలని సూచించారు. మొదటి భాషగా మాతృభాషను, రెండవ భాషగా ఇంగ్లీష్, మూడవ భాషగా హిందీ భాషల బోధనలతో పాటుగా సైన్స్,సోషల్,మ్యాథ్స్, యితర పాఠ్యంశాల్లో బోధన జరగాలని సూచించింది.

1965లోనే తమిళనాడులో హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఫిబ్రవరి 10 న 35 మంది చనిపోయారు.రెండవ జాతీయ విద్యా విధానం 1986 మరియు జాతీయ విద్యా విధానం పునర్విమర్శ 1992 లో కూడా విద్యా బోధనల్లో ""త్రిభాషా సూత్రాన్నే పాటించాలని నొక్కి చెప్పింది. అయినప్పటికీ తమిళనాడులో "ద్విభాషా విధానం" తమిళం, ఇంగ్లీష్,యితర పాఠ్యంశాలలోనే విద్యాబోధన జరిగింది.అయితే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తెచ్చిన ""జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)2020 లో మాత్రం ""త్రిభాషా సూత్రాన్ని" తప్పనిసరిగా పాటించాలని ఒత్తిడి చేస్తుంది.ఎన్ఇపి 2020 లో రాజ్యాంగ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని బహుళ భాషా వాదాన్ని ప్రోత్సహించడంతో పాటుగా జాతీయ ఐక్యతకు త్రిభాషా అమలును కొనసాగిస్తామని చెప్పుతుంది.

తమిళనాడు ప్రభుత్వం అనుసరించిన హిందీ భాష వ్యతిరేకత కారణంగా ""సమగ్ర శిక్షా అభియాన్ "" (ఎస్ఎస్ఎ)కింద కేంద్రం విద్య సహాయంగా ఇచ్చే రూ.573 కోట్లను నిలిపివేశారు.దానితో స్వయానా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్ హిందీ అనేక మాతృభాషలను మింగేసిందని ఆరోపణలు చేశాడు. భోజ్ పురి,మైథిలీ,అవధి,బ్రజ్,బుందేలీ, గర్వాలీ,కుమావోని,ఛత్తీష్ గడ్, సంథాలీ,అంజికా, హెూ, ఖరియా,ఖోర్తా, కుర్మాలి, కురుఖ్,ముండారి భాషలు కనుమరుగుతున్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు.నిజంగానే ఒక భాష కనుమరుగు అయితే సాంస్కృతిక ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, మానసిక వికాసం,కాలరాయబడి ఒక మానవ సమూహం, ఒక ప్రాంతం తన ఉనికిని కోల్పోయి భాషా ఆధిక్యతతో న్యూనతకు లోనవుతుంది.

భారత దేశంలో 29 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల కలయికగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కొనసాగుతుంది.ఇందులో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉన్నవి.అందుగురించి కేంద్ర ప్రభుత్వం సమైక్య వాదం(ఫెడరలిజం) స్ఫూర్తితో రాష్ట్రాల,పౌరుల హక్కుల రక్షణకు తోడ్పడాలి. 347 వ,అధికరణం ప్రకారంగా రాష్ట్రపతి ఆమోదంతో మెజారిటీ ప్రజలు మాట్లాడే భాషను రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకై పాలన భాషగా ఉపయోగించుకునే అవకాశం ఉంది.కాని అర్ధాధికారం కలిగిన రాష్ట్ర అధికార భాషా చట్టాలను రూపొందించారు.రాష్ట్ర భాషలలో, మాతృభాషలలో పాలన కొనసాగడం లేదు.అత్యున్నత పార్లమెంటులో చట్ట సభల ప్రతినిధులకు మాతృభాషలలో మాట్లాడే,ప్రజా సమస్యలను నివేదించుకునే అవకాశం లేదు.సాంకేతికతతోగాని,మానవ జ్ఞానంతోగాని ప్రతి రాష్ట్ర భాషను తర్జుమా చేసి ప్రతినిధులను ప్రోత్సహించి సమస్యలను పరిష్కరించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది.సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డి. వై చంద్ర చూడ్ కోర్టు తీర్పులను ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉంచే ప్రక్రియను 2023 జనవరి 25 న ప్రారంభించారు. కాని ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. కనీసం జిల్లా సివిల్,క్రిమినల్ కోర్టులలో కూడా ప్రాంతీయ భాషలలో తీర్పులను ఇవ్వడం లేదు.సాక్షుల వాంగ్మూలాన్ని కూడా ప్రాంతీయ భాషల్లో నమోదు చేయడం లేదు.మాతృభాష అంటే తల్లి భాష మాత్రమే కాదు.అన్యాక్రాంతానికి తగని జన్మసిద్ధ హక్కుల భావన ప్రాతిపదికగా సహజ న్యాయ సిద్దంగా నేర్చుకున్న జన్మసిద్దమైన భాష. స్వతహా సిద్ధంగా నేర్చుకున్న మాతృభాష మానవ హక్కుగా పరిణతి చెందిన భాష అయింది. ప్రజలకు తెలియని భాషలో పాలన సాగడం వలన నాగరికత, ప్రగతికి,స్వేచ్ఛ వికాసాలకు అడ్డుకట్ట అవుతుంది.

ప్రజల భాషలో ప్రభుత్వ పాలన కొనసాగడం వలన భాషా వ్యక్తిత్వ వికాసంతో సంపూర్ణంగా అకళింపు చేసుకుని ప్రజాస్వామ్యంలో ప్రజలు భాగస్వామ్యం అవుతారు.ప్రజాస్వామ్య సౌథం పరిఢవిల్లుతుంది. కాబట్టి మొదటగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజల మాతృ భాషలలో పాలనను కొనసాగించాలి. విజ్ఞాన సముపార్జనకు,ఉపాధి అవకాశాలకు, ప్రపంచ దేశాల్లో కూడా ఉపాధి అవకాశాలకు మెండుగా ఉపయోగపడుచున్న ఇంగ్లీష్ భాష అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతర కార్యాచరణతో ముందుకు పోవాలి.హిందీ భాషను సుప్రీంకోర్టులో న్యాయ పాలన భాషగా కొనసాగించాలని చర్చకు వచ్చినప్పుడు ""లా కమీషన్""తమ 2016వ,నివేదికలో సాధ్యం కాదని తేల్చి చెప్పింది. దానికి కేంద్ర ప్రభుత్వం కూడా సమర్ధించుకున్నది.కాని మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్ హైకోర్టులలో మాత్రం హిందీ న్యాయ పాలన భాషగా కొనసాగించడానికి సమ్మతించింది. విద్యాబోధనలో మాతృభాషను, ఇంగ్లీష్ భాషను తప్పనిసరిగా చేసి, హిందీ భాష బోధనను ఐచ్చికం చేసి భారత దేశం పెడరలిజం(సమైక్యవాదం) స్ఫూర్తిని ఆచరించాలని ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు.

# హాల్ టికెట్ల కొరకు తప్పని తిప్పలు

ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రైవేటు విద్యాసంస్థలలో లక్షలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థి దశలో అత్యంత కీలకమైన పదవ తరగతి, ఇంటర్ మీడియేట్ మొదటి,రెండవ సంవత్సర వార్షిక పరీక్షలు ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాలలో దాదాపు ప్రారంభమయ్యాయి. వార్షిక పరీక్షల ప్రారంభ సమయంలో గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రైవేటు విద్యాసంస్థల వద్ద హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి.ఫీజులు చెల్లించలేక, ఫీజులు చెల్లించేంత వరకు పరీక్షలు రాసేందుకు అవసరమైన హాల్ టికెట్లు ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇవ్వక విద్యార్థులు అనేక మంది కన్నీటి పర్యంతం అయ్యారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇటువంటి కడు దయనీయమైన దృశ్యాలు కంటిలో నీళ్ళు తెప్పిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామాలకు భాద్యులుగా ఎవరిని నిందించాలి ? వేలాది, లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత తమకు లేకున్నా తమ పిల్లలను కార్పోరేట్ పాఠశాలలో చేర్పిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులనా ? విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా ముందు మాకు చెల్లించవలసినది చెల్లించి హాల్ టికెట్లు తీసుకెళ్లండి అని విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఫీజు బకాయి కొరకు వ్యాపార దృక్పధంతో ఒత్తిడి చేస్తున్నకార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలనా ? గత కొద్ది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉద్భవించే ఇటువంటి పరిణామాలపట్ల చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలనా ? 90 దశకం నుండి గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో నగర, పట్టణ, గ్రామ స్థాయి వరకు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలు పుట్టగొడుగులుగా వ్యాపించాయి. రెండు తెలుగు రాష్ట్రాల లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు దేశంలో ఎక్కడా లేవు అనేది నిర్వివాదఅంశం. ఈ ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులపై నిర్దిష్ట ప్రమాణాలు లేవు. అదేవిధంగా ఏమాత్రం నియంత్రణా లేదు. ఒక్కో విద్యాసంస్థలో ఒక్కో తరగతికి ఒక్కో ఫీజు మొత్తం వసూలు చేస్తూ ఉండడం గమనార్హం. అయినా బలమైన ఆర్థిక నేపధ్యం ఉన్న వారితో పాటూ ఎగువ,దిగువ మధ్యతరగతి ప్రజలు తమ తాహతకు మించి తమ పిల్లలను ఈ కార్పోరేట్ విద్యాసంస్థలలో చేర్పిస్తున్నారు. కొంత మంది పేద ప్రజలు కూడా అనాలోచితంగా తమ శక్తికి మించి తమ పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించి ఇల్లూ,వళ్ళూ గుల్ల చేసుకుంటున్నారు. తమకన్నా తమ పిల్ల భవిష్యత్తు బాగుండాలి, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివిస్తే తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది అనే ఉద్దేశ్యంతో పేద,మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను పైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్పిస్తున్నారు.పర్యవసానంగా తమ పిల్లల ఫీజులు చెల్లించేందుకు, చెల్లించలేక వారు అష్ట కష్టాలు అనుభవిస్తున్నారు. అనేక మంది తమ ఆస్తులు అమ్ముకుంటున్నారు. కొంత మంది అప్పుల పాలవుతూ అవమానాల పాలవుతున్నారు.అదేవిధంగా మరికొంత మంది తమ పిల్లలను నాణ్యమైన ఉన్నత చదువులు చదివించుకునేందుకు సొంత ఊర్లను,అయిన వారిని వదలి సుదూర ప్రాంతాలకు వలస వెళుతూ ఉన్నారు. అలా వెళ్ళిన వారు తమ పిల్లలను ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్పించి అష్టకష్టాలు పడుతూ చాలీ చాలని ఆదాయంతో తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా తాము సంపాదిస్తున్న మొత్తాన్ని తమ పిల్లల ఫీజులకు, భవిష్యత్తుకే వెచ్చిస్తూ ఉంటారు. ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల మొత్తం ఫీజులో కొద్దిగా మాత్రమే చెల్లిస్తారు. కాలక్రమేణా కొద్ది కొద్దిగా ఫీజ్ చెల్లిస్తూ విద్యాసంవత్సరం చివరిన వార్షిక పరీక్షల సమయంలో మొత్తం ఫీజు చెల్లిస్తారు. కొద్దిమంది వార్షిక పరీక్షల సమయంలో కూడా ఫీజులు చెల్లించలేక పోతారు. అలా ఫీజు చెల్లించని వారి పిల్లలను వార్షిక పరీక్షలకు కూర్చోబెట్టమని బెదిరిస్తూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నానా యాగీ చేస్తాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటూ,విద్యార్థులూ తీవ్ర మనోవ్యధకు గురి అవుతూ వారు అనుభవించే బాధ వర్ణనాతీతం. అత్యధిక భాగం విద్యాసంస్థలు ఫీజుల కొరకు స్వయంగా విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ ఉండడంతో విద్యార్థుల జీవితాల పురోభివృద్ధికి అత్యంత అవశ్యకమైన పది, ఇంటర్ మీడియేట్ చివరి సంవత్సరపు పరీక్షలు రాసే విద్యార్థులు అనేక మంది డిప్రెషన్ లోకి వెళ్ళిన సందర్భాలు అనేకం ఉన్నాయి.తోటి విద్యార్థుల ముందు విద్యాసంస్థల ఫీజు కొరకు ఒత్తిడి చేయడంతో అవమానంగా భావించిన విద్యార్థులు కొందరు అక్కడక్కడా ఆత్మహత్యా యత్నాలు చేసుకున్న దృశ్యాలు కూడా ఇటీవల కనిపించడం చాలా బాధాకరం, దురదృష్టకరం. వేలు,లక్షల రూపాయలు ఉన్న ఫీజు మొత్తంలో కేవలం 10 వేలు,20 వేల రూపాయలు బకాయిలు ఉన్న విద్యార్థులను కూడా వార్షిక పరీక్షలకు కూర్చోబెట్టేందుకు, హాల్ టికెట్లు ఇచ్చేందుకు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు, ఒత్తిడికి గురిచేస్తూ ఉన్నాయి. విద్యార్థులకు సంబందించిన ప్రతి సర్టిఫికెట్ విద్యా సంస్థలలో ఉంటాయి. వార్షిక పరీక్షలు అయిన వెంటనే విద్యాసంస్థ నుంచి పోయేటప్పుడు విద్యార్థికి కచ్చితంగా ఆ సర్టిఫికెట్లు కావాలి. ఆసమయంలో కూడా బకాయి ఉన్న ఫీజును విద్యాసంస్థలు రాబట్టుకోవచ్చు. కానీ ఈ సమయం మించిపోతే ఫీజు రాదు అన్నట్లుగా వార్షిక పరీక్షల సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలు కాల్ మనీ సంస్థలుగా వ్యవహరిస్తూ విద్యార్థులనుంచి ఫీజు బకాయిలు వసూలు చేస్తూ ఉండడం శోచనీయం. తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా మరియు అవమాన భారంతో తమ పిల్లల ఫీజుల కొరకు ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న ఒత్తిడి విషయం పై ఉన్నతాధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఒత్తిడి చేయకుండా గిమభనంగా వివాహరిస్తున్నారు.

కైలసాని శివప్రసాద్, .9440203999

సూర్య
విజయవాడ
ఆదివారం
16 మార్చి 2025



# బిజినెస్

## 100 ఏళ్ల పురాతన రాజభవనం హోటల్‌గా.. టాటాతో కీలక ఒప్పందం!



రంగుల పండుగ అయిన హోలీ శుభ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది రాష్ట్రానికి చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు. పరిశ్రమ, వాణిజ్య మంత్రి సంతాన చక్మా, పర్యాటక మంత్రి సుశాంత చౌదరి కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని అనేక రాజభవనాలు 5, 7 నక్షత్రాల హోటళ్ళుగా మార్చారు. కానీ నేటికీ ఇలాంటి రాజభవనాలు చాలా ఉన్నాయి. అలాంటి 100 సంవత్సరాల పురాతనమైన ప్యాలెస్ విధి మారబోతోంది. రాబోయే మూడు సంవత్స రాలలో దీనిని 5నక్షత్రాల హోటల్‌గా మార్చబోతున్నారు. దీని బాధ్యతను టాటా గ్రూప్ హోటల్ కంపెనీ ఐహెచ్‌సిఎల్ తీసుకుంది. దీనిపై కంపెనీ రూ.250కోట్లు ఖర్చు చేస్తుంది. అలాగే, టాటా గ్రూప్ ఈ ఒప్పందం ఎవరితో చేసుకుంది కూడా తెలుసుకుందాం. 100 ఏళ్ల నాటి పుష్పబంట ప్యాలెస్‌ను ప్రపంచ స్థాయి ఫైవ్ స్టార్ హోటల్‌గా మార్చడానికి త్రిపుర ప్రభుత్వం శుక్రవారం ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయంలో రెండు పార్టీలు ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు)పై సంతకం చేశా యని రాష్ట్ర ముఖ్య మంత్రి మాణిక్ సాహా తెలిపారు. పుష్పబంట ప్యాలెస్‌లో ప్రపంచ స్థాయి ఫైవ్‌స్టార్ హోటల్‌ను ఏర్పాటు చేయడానికి తాజ్ (గ్రూప్ యాజమాన్యంలోని ఐహెచ్ సిఎల్ అనే యూనిట్‌తో కలిసి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మీడియాతో ఆయన తెలిపారు. రంగుల పండుగ అయిన హోలీ శుభ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది రాష్ట్రానికి చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు.

## కార్స్ 24లో కొత్త కార్లు

హైదరాబాద్ : భారత దేశంలో కొత్త కారు కొనడం సాంప్రదాయకంగా సంక్లిష్టమైన ప్రయా ణం. ఆన్‌రోడ్‌ధర, వెయిటింగ్ పీరియడ్‌లు మరియు అందు బాటులో ఉన్న ఆఫర్‌ల వంటి ముఖ్యమైన వివరాలను సేకరించడానికి కాబోయే కొనుగోలుదారులు తరచుగా ఆన్‌లైన్ సమీక్షలు, డీలర్షిప్ సందర్శనలు మరియు ఫ్రాగ్మెంటెడ్ ఇన్ఫర్మేషన్ సోర్స్‌ల ద్వారా నావిగేట్ చేస్తూ ఉంటారు. ఈ చెల్లాచెదురైన విధానం సమయాన్ని వినియోగించడమే కాకుండా గందరగోళం మరియు అలసటకు దారితీస్తుంది. ఈ సవాళ్లను గుర్తిస్తూ, భారతదేశపు ప్రముఖ ఆటోటెక్ ప్లాట్ ఫారమ్ కార్స్ 24 ఈరోజు కొత్త కార్లను పరిచయం చేసింది, సరికొత్త కారును కొనుగోలు చేయడానికి మరింత తెలివైన, మరింత పారదర్శకమైన మరియు అభివృద్ధి చెందుతున్న మార్గాన్ని తీసుకువస్తోంది. ఈ చొరవ మొత్తం కార్-కొనుగోలు ప్రక్రియను ఒకే, అతుకులు లేని ప్లాట్ఫారమ్గా ఏకీకృతం చేయడం, బహుళ సైట్ సందర్శనలు మరియు షోరూమ్ చర్చల అవసరాన్ని తొలగిస్తుంది. కొనుగోలుదారులు ఇప్పుడు నిజమైన ఆన్-రోడ్ ధరలను యాక్సెస్ చేయవచ్చు, మోడల్లను సరిపోల్చవచ్చు, టెస్ట్ డ్రైవ్ లను బుక్ చేసుకోవచ్చు మరియు ఫైనాన్సింగ్ ఆఫర్లను అన్వేషించవచ్చు. బడ్జెట్-స్నేహపూర్వక హ్యాచ్బ్యాక్ లేదా టాప్-ఎండ్ ఎస్ యువి కోసం శోధించినా, ప్రతిదీ ఇప్పుడు కేవలం ఒక క్లిక్ దూరంలో ఉంది మరియు ఇది ఇక్కడ నుండి మెరుగుపడుతోంది.

ఈ విస్తరణ కార్స్ 24 బెటర్ డ్రైవ్స్, బెటర్ లైవ్ల విజన్కి మరో మెట్టు, కారు యాజమాన్యాన్ని సులభతరం చేయడం, వేగవంతమైనది, వినూత్నమైనది మరియు మరింత ప్రాప్యత చేయగలదు. కార్-కొనుగోలు అనుభవాన్ని మళ్లీ ఊహించడం ద్వారా, కార్స్ 24 మార్పు కోసం చాలా కాలం తర్వాత పరిశ్రమకు వేగం, పారదర్శకత మరియు సౌకర్యాన్ని అందిస్తోంది.

## అసెట్ సిల్వర్ ఇటిఎఫ్‌ను ప్రారంభించిన 360 వన్



ముంబై : 360 వన్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ 360 వన్ సిల్వర్ ఇటిఎఫ్‌ను ప్రారంభించినట్లు ప్రకటిం చింది. ఇది వెండి దేశీయ ధరలను ప్రతిబింబించే /ట్రాకింగ్ చేసే ఓపెన్-ఎండ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్. ఈ పెట్టుబడి పరిష్కారం పెట్టుబడిదారులకు వెండిని బహిర్గతం చేయడానికి అనుకూలమైన, ద్రవ మరియు తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తుంది-ఈ ఆస్తి దాని పారిశ్రామిక డిమాండ్ మరియు ద్రవ్యోల్బణాన్ని నిరోధించే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందింది.

కొత్త ఫండ్ ఆఫర్ 10 మార్చి నుండి 20 మార్చి 2025 వరకు తెరిచి ఉంటుంది. కనీస దరఖాస్తు మొత్తం రూ. 1000 (మరియు ఆ తర్వాత రె.1 యొక్క గుణిజాలలో.) ఎన్ఎఫ్ఓ ధర రూ. యూనిట్‌కు రూ.10.లుగా ఉంది. 360 వన్ సిల్వర్ ఇటిఎఫ్ దాని మొత్తం ఆస్తులలో కనీసం 95% వెండి లేదా వెండి సంబంధిత సాధనాలకు కేటాయిస్తుంది, దేశీయ వెండి ధరల కదలికలతో దగ్గరి అమరికను నిర్ధారిస్తుంది. లిక్విడిటీని మెరుగుపరచడానికి మరియు ఫండ్ మేనేజ్ మెంట్ ను ఆప్టిమైజ్ చేయడానికి డెట్ లేదా మనీ మార్కెట్ సెక్యూరిటీలలో 5% వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

360 వన్ ఆస్తి సిఈఓ రాఘావ్ అయ్యంగార్ మాట్లాడుతూ, "సిల్వర్ అనేది పారిశ్రామిక వృద్ధి సామర్థ్యంతో విలువైన లోహ స్థిరత్వాన్ని మిళితం చేసే ఒక ప్రత్యేకమైన ఆస్తి. 360 వన్ సిల్వర్ ఇటిఎఫ్తో, పెట్టుబడిదారులకు భౌతిక యాజమాన్యం యొక్క సంక్లిష్టత యొక్క సంక్లిష్టత లేకుండా వెండి యొక్క దీర్ఘకాలిక విలువలో పాల్గొనడానికి పెట్టుబడిదారులకు సరళమైన మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు

### సింగిల్ ఛార్జ్‌తో 500 కి.మీ




టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు.. సింగిల్ ఛార్జ్తో 500 కి.మీ టాటా మోటార్స్ నుంచి మరో ఎలక్ట్రిక్ కారు మార్కెట్ ను షేక్ చేయడానికి సిద్ధంగా ఉంది. కంపెనీ తన రాబోయే హారియర్ ఈవీ ప్రొడక్షన్-రెడీ వెర్షన్ను ప్రవేశపెట్టింది. ఈ కారు త్వరలో భారతదేశంలో అందుబాటులోకి రావచ్చు. ఇంతకుముందు ఈ కారు జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ ఎక్స్ పోలో ప్రదర్శించింది కంపెనీ. కానీ అప్పుడు ఇది కేవలం ఎగ్జిబిషన్ మోడల్ మాత్రమే. ఇప్పుడు టాటా ఈ కారును టెస్ట్ ట్రాక్లో నడపడం ద్వారా దాని సామర్థ్యాలను ప్రదర్శించింది.

ఈ హరియర్ ఈవీ కారు అద్భుతమైన డిజైన్తో రానుంది. దాని లుక్ పెట్రోల్ వెర్షన్ ని పోలి ఉంటుంది. అయితే దీనిలో కొన్ని ప్రత్యేక మార్పులు చేసింది. ఇది పెట్రోల్ వెర్షన్ నుండి భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు దాని ముందు భాగంలో క్లోజ్డ్ గ్రిల్, కొత్తగా రూపొందించిన బంపర్ ఉన్నాయి. ఇది నిలువు స్లాట్ లను కలిగి ఉంది. ఇవి మొదట కర్వ్ ఈవీలో కనిపించాయి. అలాగే ఇది ఎల్ఈడీ లైట్లను కలిగి ఉంది. ఇవి స్వాగతం, వీడ్కోలు యానిమేషన్లతో వస్తాయి. ఈ కారు డిజైన్ ను మరింత మెరుగుపరచడానికి దీనిలో కొత్త స్టైల్ అల్లాయ్ వీల్స్ ను ఏర్పాటు చేశారు. కారు వెనుక భాగం మునుపటిలాగే కనిపిస్తుంది. కానీ దీనికి కనెక్ట్ చేయబడిన ఎల్ ఈ డీ టెయిల్ లైట్లు ఉన్నాయి. ఇది కొద్దిగా భిన్నంగా ఉంటుంది. అలాగే, వెనుక బంపర్ కూడా పునఃరూపకల్పన చేయబడింది. ఇప్పుడు ముందు బంపర్ లాగా నిలువు స్లాట్లకు సరిపోతుంది. లోపలి భాగంలో టాటా హారియర్ ఈవిఎల్లే అవుట్ పెట్రోల్ వెర్షన్ని పోలి ఉంటుంది. క్యాబిన్ ముఖ్యాంశాలు వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేకు మద్దతు ఇచ్చే 12.3-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్. ఇందులో 10.25-అంగుళాల ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 10-స్పీకర్ జెబిఎల్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ఏడు ఎయిర్బ్యాగులు, ఈబిడిఆ తో కూడిన ఏబిఎస్ , వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్ తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, టిపిఎంఎస్ ఏడాస్ వంటి ఫీచర్లు అందించింది.

## రీసైకిల్ చేసిన పిఈటీతో ఫుడ్ ప్యాకేజింగ్



ఢిల్లీ: భారతదేశపు అతిపెద్ద బహుళజాతి సౌకర్య వంతమైన ప్యాకేజింగ్ మరియు పరిష్కారాల సంస్థ యుఫ్లెక్స్ రీసైక్లింగ్ ప్రక్రియ కోసం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఆమోదం పొందిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ ఆమోదంయుఫ్లెక్స్ఫుడ్ ప్యాకేజింగ్లో రీసైకిల్డ్ పాలిథిలిన్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తుంది, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడంలో మరియు గ్లోబల్ బ్రాండ్లకు వారి స్థిరత్వ లక్ష్యాలను చేరుకోవడంలో ఒక ప్రధాన దశను సూచిస్తుంది.

ఉత్పత్తిదారు బాధ్యత చట్టానికి మద్దతు ఇవ్వాలనే మా నిబద్ధతకు అనుగుణంగా, మా రీసైక్లింగ్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఈ ముఖ్యమైన పెట్టుబడిని ప్రకటించినందుకు మేము గర్విస్తున్నాము. స్థిరమైన ప్యాకేజింగ్ను ప్రోత్సహించడానికి ప్లాస్టిక్ ప్యాకేజింగ్లో రీసైకిల్ చేసిన కంటెంట్ని సేకరించడం, రీసైక్లింగ్ చేయడం, పునర్వినియోగం చేయడం మరియు ఉపయోగించడం కోసం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన లక్ష్యాలను నిర్దేశించింది. మా మెరుగుపరచబడిన రీసైక్లింగ్ కార్యకలాపాలు బ్రాండ్ యజమానులకు వారి ఈపీఆర్ కమిట్ మెంట్ లను అందుకోవడానికి మరియు స్థిరమైన ప్యాకేజింగ్ కు ప్రపంచ ప్రమాణాన్ని సెట్ చేయడానికి శక్తినిస్తాయి, "అని మిస్టర్ జీవరాజ్ గోపాల్ పిళ్లై అన్నారు.

## ట్రక్ డ్రైవర్ల కోసం హెచ్‌డిబిఎఫ్‌ఎస్ ట్రాన్స్‌పోర్ట్ ఆరోగ్య కేంద్రం




విజయవాడ, మార్చి 2025: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయ వాడలో మమతా హెల్త్ ఇన్ స్టిట్యూట్ ఫర్ మదర్ & చైల్డ్ సహకారంతో తన ఎనిమిదవ ట్రాన్స్ పోర్ట్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించింది. ట్రక్ డ్రైవర్లు మస్క్యులో స్కెలెటల్ రుగ్మతలు, దీర్ఘకాలిక వెన్ను మరియు కాళ్ళ నొప్పి మరియు ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ఇతర శారీరక సమస్యల వంటి అనేక రకాల ఆరోగ్య పరిస్థితుల తో బాధపడుతున్నారు, కానీ ఆరోగ్య సంరక్షణకు పరిమిత ప్రాప్యతను కలిగి ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ మరియు లాజిస్టిక్స్ పరిశ్రమలో అంతర్భాగ మైన ట్రక్ డ్రైవర్ల జీవితాలను మెరుగుపరచడంలో హెచ్ డిబి నిబద్ధతను ఈ చొరవ ప్రదర్శిస్తుంది. హెచ్‌డిబిఎఫ్ఎస్ ప్రాంతీయ మేనేజర్ జె ప్రమోద్ రావు మాట్లాడుతూ,"భారతదేశ లాజిస్టిక్స్ పరిశ్రమకు ట్రక్ డ్రైవర్లు వెన్నెముక వంటివారు, అయినప్పటికీ వారి ఆరోగ్య సంరక్షణ అవసరాలు విస్మరించబడుతున్నాయి. ట్రాన్స్పోర్ట్ ఆరోగ్య కేంద్రాలు ఈ లోటును పూరించి వారికి ఉచిత ఆరోగ్య సంరక్షణను అందిస్తాయి. విజయవాడలోని ఈ కేంద్రం ఈ ప్రాంతంలోని ట్రక్ డ్రైవర్ల జీవితా ల్లో సానుకూల మార్పులను తీసుకువస్తుంది."మమతా-హెచ్ఐఎంసి డిప్యూటీ డైరెక్టర్ మురారి చంద్ర మాట్లాడుతూ, "విజయవాడలోని ఈ ట్రాన్స్‌పోర్ట్ ఆరోగ్య కేంద్రం కోసం మేము మరియు హెచ్‌డిబిఎఫ్ఎస్ మొదటిసారిగా సహకరించాము. ఈకేంద్రం ఈప్రాంతంలోని ట్రక్ డ్రైవర్లకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది. ఈ కేంద్రం వైద్య సేవలను అందించడమే కాకుండా ట్రక్ డ్రైవర్లకు స్థిరమైన ఆరోగ్య సంరక్షణ వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది. తక్షణ వైద్య సంరక్షణ మరియు నివార ణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్యప్రమాదాలను తగ్గించడం ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే ట్రక్ డ్రైవర్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మా లక్ష్యం."

## జీ తెలుగులో అక్కడ అమ్మాయిలు-ఇక్కడ అబ్బాయిలు




హైదరాబాద్: వారం వారం సరికొత్త సినిమాలు ప్రత్యేక కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు ఈ ఆదివారం(మార్చి 16) అదిరిపోయే లైనప్తో వచ్చేస్తోంది. ఎవర్ గ్రీన్ బ్లాక్ బస్టర్ మూవీసీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టుఉదయం 9 గంటలకు, హోలీ స్పెషల్ మెగాఈవెంట్ అక్కడ అమ్మాయి లు -ఇక్కడ అబ్బాయిలు మధ్యాహ్నం 12:30 గంటల కు, మధ్యాహ్నం 3 గంటలకు డియర్బ్రదర్టెలివిజన్ ప్రీమియర్ను అందించేందుకు సిద్ధమైంది మీ జీ తెలుగు హోలీ వేడుకల్లో భాగంగా జీ తెలుగు మార్చి9న నరసరావు పేటలో అక్కడ అమ్మాయిలు -ఇక్కడ అబ్బాయిలు పేరున మెగా ఈవెంట్ నిర్వహించింది. నరసరావు పేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీ క్రికెట్ గ్రౌండ్లో అభిమానుల కోలాహంతో ఘనంగా జరిగిన ఈ ఈవెంట్ ఈ ఆదివారం ప్రసారం కానుంది. ఈ కార్యక్ర మానికి ఎనర్జిటిక్ యాంకర్ రవి వ్యాఖ్యాతగా వ్యవహరిం చగా దీప్తి మన్నె & దర్శ చంద్రప్ప, ప్రీతి శర్మ & పృథ్వీలతో పాటు ఇతర జీ తెలుగు నటీనటులు హాజరై సందడి చేశారు మ్యాడ్ 2సినిమా హీరోలు నార్నే నితిన్, సంగీత శోభన్, రామ్ నితిన్ పాటు అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి హీరో హీరో యిన్ ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి ఈ వేడుకలో పాల్గొన్నారు. కమెడియన్ సద్దాం, సింగర్ యశస్వి ప్రేక్షకులను అలరించారు. రంగులు, సంగీతం, ఆనందంతో నిండిన ఈ వేడుక అభిమానులకు తమ అభిమాన తారలను కలిసే అవకాశం అందించింది. వైభవంగా జరిగిన ఈ వేడుకని మీరూ తప్పకుండా చూసేయండి! అంతేకాదు, జయం రవి, ప్రియాంక అరుళ్ మోహన్ జంటగా నటించిన డియర్బ్రదర్ సినిమాను టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు.కుటుంబ కథాచిత్రంగా రూపొందిన ఈ సినిమాలో భూమిక చావ్లా, రావు రమేష్, నటరాజన్ సుబ్రమణ్యం, విటివి గణేష్ తదితరులుముఖ్యపాత్రల్లో నటించారు. ఎం.రాజేష్ దర్శకత్వం లో స్క్రీన్ సీన్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించిన ఈ సినిమాకు హారిస్ జయరాజ్ సంగీతం అందించారు. ఈ సినిమాని జీతెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి! ఆదివారం అంతులేని వినోదం మీ జీ తెలుగులో.. మిస్ కాకండి!

## మహిళా వ్యాపార అభివృద్ధికి ఫెడెక్స్



ముంబై : ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్ప్రెస్ రవాణా సంస్థ అయిన ఫెడరల్ ఎక్స్ ప్రెస్ కార్పొరేషన్ ("ఫెడెక్స్") భారతదేశంలో సమగ్ర ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా 'సాక్షం' కార్యక్రమాన్ని నాలుగవ సంవత్సరంగా కొనసాగిస్తోంది. ఈ ఏడాది 'సాక్షం' 270కి పైగా మహిళా వ్యాపార వేత్తలతో పాటు 160కి పైగా ఎల్ జిబిటిక్యూఐఎం సభ్యులను సాధికారత కలిగించింది. ఈ వ్యాపార వేత్తలకు అత్యవసర వ్యాపార వనరులతో కూడిన ప్రత్యేక సాక్షం కిట్లు, మార్గదర్శకత్వం, మరియు పరిశ్రమ-సంబంధిత శిక్షణ అందించబడింది. టిఫిన్ సర్వీసులు, దర్జీ పనులు, హస్తకళలు, ఆహార సేవలు, బ్యూటీ వంటి రంగాలలో చిన్న వ్యాపారాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం మద్దతు అందిస్తోంది.

"గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్షిప్ మానిటర్ (జిఇఎం) నివేదిక ప్రకారం, మహిళలు పురుషులతో సమానంగా వ్యాపారాలను ప్రారంభించి అభివృద్ధి చేసుకునే అవకాశాలను పొందితే, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో యుఎస్ డి 5 నుండి 6 ట్రిలియన్ కొత్త ఆదాయం పొందవచ్చు," అని ఫెడెక్స్ ఇండియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సువేందు చౌధురీ తెలిపారు. "భారతదేశంలో 2.2 కోట్లకు పైగా మహిళా-స్వామ్యంలోని ఎంఎస్ఎంఈలు ఉన్నప్పటికీ, పెట్టుబడి, వ్యాపార విజ్ఞానం, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో అడ్డంకులు ఉన్నాయి. ఈ సమస్యలను తగ్గించేందుకు 'సాక్షం' ద్వారా ఫెడెక్స్, యునైటెడ్ వే భాగస్వామ్యంతో మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన మద్దతును అందిస్తోంది." 2021లో యునైటెడ్ వే ముంబైతో కలిసి ప్రారంభించిన 'సాక్షం' అనేక గణనీయమైన విజయాలను సాధించింది. 2024లో, ఈ కార్యక్రమం ద్వారా మద్దతు పొందిన 38% మంది మహిళలు, వ్యాపారం ప్రారంభించే ముందు ఆదాయం లేని వారు, ఇప్పుడు వార్షికంగా సగటున రూ.61,176 సంపాదిస్తున్నారు. అదేవిధంగా, సంవత్సరానికి ?15,000 కంటే తక్కువ సంపాదిస్తున్న 19% మంది వారి ఆదాయాన్ని రూ.66,782కి పెంచుకున్నారు. ఈ సంఖ్యలు ఈ ప్రాజెక్ట్ అందిస్తున్న ప్రత్యక్ష ఆర్థిక లాభాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. "యునైటెడ్ వే ముంబైలో, మేము ఆర్థిక సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని నమ్ముతున్నాం. 'సాక్షం' ద్వారా, మహిళలు మరియు వ్యాపార వేత్తలకు వనరులు, మార్గదర్శ కత్వం, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలను అందించడం వల్ల జరిగే సానుకూల మార్పును ప్రత్యక్షంగా చూశాం. సమగ్రమైన ఆర్థికాభివృద్ధికి ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తున్నందుకు ఫెడెక్స్కు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం," అని యునైటెడ్ వే ముంబై సిఇఓ జార్జ్ ఐకారా తెలిపారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఆల్ కెమ్ లైఫ్ సైన్స్ లిమిటెడ్

యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ) ఇంటర్మీడియట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారు చేసే భారతీయ సంస్థ ఆల్ కెమ్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ను (డీఆర్ హెచ్ పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ రూ. 190 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుంది. అలాగే, 71,55,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్లయిన కాంతిలాల్ రమణ్ లాల్ పటేల్ 35,77,500 షేర్లను, మనీషా బిపిన్ పటేల్ 35,77,500 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. ఈ షేర్ల ముఖ విలువ రూ. 10గా ఉంటుంది.


సమీకరించిన నిధుల్లో సుమారు రూ. 130 కోట్లను నిర్దిష్ట రుణాల చెల్లింపునకు, కార్పొరేట్ అవసరాలు, ఇతరత్రా వ్యాపార అవసరాల కోసం కంపెనీ ఉపయోగించుకోనుంది. ఆల్ కెమ్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ 2017లో ఏర్పాటైంది. ఈ క్రమంలో 263 ప్రోడక్టుల తయారీ సామర్థ్యాలను సంపాదించింది. అలెంబిక్ ఫార్మా, బాండ్ కెమికల్, కెమోసింథా బీవీ, కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ తదితర దేశ, విదేశ సంస్థలు కంపెనీకి కస్టమర్లుగా ఉన్నాయి.

2024 డిసెంబర్ 31 నాటికి భారత్లోని 13 రాష్ట్రాల్లో, అంతర్జాతీయంగా 22 దేశాల్లోని కస్టమర్లకు కంపెనీ సేవలు అందిస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరం నాటికి సంస్థకు భారత్లో 148 కస్టమర్లు, అంతర్జాతీయంగా 66 సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయి. గుజరాత్ వదోదరలోని మంజుసార్ లో కంపెనీకి తయారీ ప్లాంటు ఉంది. 2024 డిసెంబర్ 31 నాటికి ఈ ప్లాంటు మొత్తం ఎక్విప్మెంట్ సామర్థ్యం 1,133.50 KL గా ఉంది. ఎమ్ కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.

2024, 2023, 2022 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 12.75 శాతం వృద్ధి చెందింది. వరుసగా 137.42 కోట్లు, రూ. 105.71 కోట్లు, రూ. 108.1 కోట్లుగా నమోదైంది. లాభం వరుసగా రూ. 23.40 కోట్లు, రూ. 17.98 కోట్లు, రూ. 14.13 కోట్లుగా నమోదైంది. 2024 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆరు నెలల వ్యవధికి ఆదాయం రూ. 78.44 కోట్లుగా, లాభం రూ. 10.89 కోట్లుగా నమోదైంది.

## 20న ఒప్పో ఎఫ్ 29 సిరీస్

### డ్యూరబుల్ ఛాంపియన్ ప్రారంభం




20 మార్చి 2025న డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్29 సిరీస్‌ను ప్రారంభించనుంది. దేశం అత్యంత సవాలుగా ఉన్న పర్యావరణ పరిస్థితులను తట్టుకు నేలా రూపొందించబడిన ఈ స్మార్ట్‌ఫోన్లో 360టీ ఆర్మర్ బాడీ, ఎక్స్ట్రీమ్ వాటర్ప్రూఫింగ్ మరియు మిలిటరీ టెస్టిఫికేషన్-14 ప్రమా ణపత్రాన్ని కలిగి ఉంది. భారతీయ శ్రామిక శక్తి అవసరాలకు అనుగుణంగా, ఒప్పో ఎఫ్ 29 సిరీస్, 360టీ ఆర్మర్ బాడీతో ఊహించని చుక్కలు మరియు ప్రభావాలను తట్టుకునేలా రూపొందించబడింది.

ఒప్పో ఎఫ్29 సిరీస్, లోని స్పాంజ్ బయోనిక్ కుషనింగ్ దాని ఎలివేటెడ్ బ్యాటరీ కవర్ మరియు సైడ్ ఫ్రేమ్ అదనపు రక్షణ పొరను జోడిస్తుంది. అయితే జలపాతం నుండి నష్టాన్ని తగ్గించడానికి ప్రభావాన్ని గ్రహిస్తుంది.

అదే సమయంలో, ఒప్పో ఎఫ్ 29 సిరీస్,లోని కొత్త రైజ్డ్ కార్నర్ డిజైన్ కవర్ నాలుగు మూలలను దెబ్బతినకుండా రక్షిస్తుంది.

నీరు మరియు ధూళి నిరోధకతకు అత్యంత ప్రాధాన్యమైన బ్రాండ్‌లిఅధిక ఉష్ణోగ్రత, తక్కువ ఉష్ణోగ్రత, షాక్, వర్షం, ఘనీభవన నీరు, ఇసుక, ధూళి, ఉప్పు పొగమంచు, సౌర వికిరణం, తేమ, ప్రకంపనల నిరోధక పరీక్షలకు వ్యతిరేకంగా 14 మిలిటరీ స్టాండర్డ్ పరీక్షలకు లోబడి ఉంది .

## స్కూట్‌కు వాల్యూ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు




సింగపూర్ ఎయిర్ లైన్స్ యొక్క తక్కువ-ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్, ఏవియేషన్ వీక్ నెట్‌వర్క్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ వరల్డ్) నిర్వహించిన 51వ ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ వరల్డ్ ఎయిర్ లైన్ ఇండస్ట్రీ అచీవ్‌మెంట్ అవార్డులలో వాల్యూ ఎయిర్ లైన్ ఆఫ్ ది ఇయర్ బిరుదును అందుకుంది.

విమానయాన పరిశ్రమలో అత్యంత గౌరవనీయమైన ప్రశంసలలో ఒకటిగా విస్తృతంగా పరిగణించబడుతున్న ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ వరల్డ్ ఎయిర్లైన్ ఇండస్ట్రీ అచీవ్ మెంట్ అవార్డులు వాయు రవాణా పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైనవి, గ్రహీతలను ఏవియేషన్ వీక్ నెట్ వర్క్ ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ వరల్డ్, కాపా మరియు రూట్స్ నుండి ఎడిటర్లు మరియు విశ్లేషకుల ప్యానెల్ ఎంపిక చేస్తుంది.

మే 30, 2025న భారతదేశంలోని న్యూఢిల్లీలో జరిగే ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ వరల్డ్అవార్డ్స్ గాలా డిన్నర్‌లో స్కూట్కు అధికారికంగా ఈ అవార్డును ప్రదానం చేస్తారు. తక్కువ ఖర్చుతో కూడిన విమానయాన రంగంలో అత్యుత్తమ విలువ, అసాధారణమైన కస్టమర్ సేవ మరియు కార్యాచరణ నైపుణ్యాన్ని అందించడంలో ఎయిర్లైన్ యొక్క నిరంతర నిబద్ధతను ఈ అవార్డు ప్రతిబింబిస్తుంది.

స్కూట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లెస్లీ థంగ్ తన కృతజ్ఞతను తెలియజేస్తూ, "వరుసగా రెండవ సంవత్సరం 'వాల్యూ ఎయిర్ లైన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపిక కావడం మాకు గౌరవంగా ఉంది, ఈ గుర్తింపు ఈ ప్రాంతంలో అగ్రస్థానంలో ఉన్న వాల్యూ ఎయిర్ లైన్ గా మా స్థానాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు కొత్త పరిశ్రమ ప్రమాణాలను నెలకొల్పడాన్ని కొనసాగించడానికి మాకు స్ఫూర్తినిస్తుంది. ఈ విజయం మొత్తం స్కూట్ బృందం యొక్క అంకితభావం మరియు జట్టుకృషికి నిదర్శనం, శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధత మా విజయంలో కీలక పాత్ర పోషించింది." అని అన్నారు.

## ఇన్ఫీబీమ్ అవెన్యూతో సుటెక్స్ కో-ఆపరేటివ్ బ్యాంక్ భాగస్వామ్యం



ఇప్పుడు 60౦ ప్రముఖ బ్యాంకులను కలిగి ఉన్న దాని భాగస్వాములకు అత్యాధునిక చెల్లింపు సౌకర్యాలను అందించడం ద్వారా దాని వృద్ధి మార్గంలో బలంగా కొనసాగుతోంది, "ఇన్ఫీబీమ్ అవెన్యూ మరో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. గాంధీనగర్‌కు చెందిన లిస్టెడ్ ఫిన్టెక్ ఎంటిటీ దక్షిణ గుజరాత్ లోని ప్రముఖ బ్యాంకు అయిన సుటెక్స్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌తో కలిసి పనిచేసింది, కోర్ బ్యాంకింగ్ సౌకర్యాలతో విస్తృతమైన కస్టమర్లకు సేవలందిస్తోంది.

ఈ సహకారం ద్వారా, ఇన్ఫీబీమ్ అవెన్యూస్ తన వ్యాపారులకు సురక్షితమైన డైరెక్ట్ డెబిట్ డిజిటల్ చెల్లింపులను అందించడానికి బ్యాంక్‌ను అనుమతిస్తుంది, ఇందులో బహుళ-కరెన్సీ చెల్లింపులు, వ్యాపారాలు మరియు కస్టమర్‌ల కోసం లావాదేవీలను సులభతరం చేస్తుంది.

ఈ ఏకీకరణ "ఇన్ఫీబీమ్ అవెన్యూ డిజిటల్ చెల్లింపు అవస్థాపనను మెరుగుపరచడంలో మరియు దాని నెట్‌వర్క్‌లో అతుకులు మరియు సమర్థవంతమైన లావాదేవీలను సులభతరం చేయడంలో నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ ప్రకటనకు సంబంధించిన పత్రికా ప్రకటన మెయిల్కు జోడించబడింది. ఈ వార్తను కవర్ చేయడం ద్వారా మీరు మాకు సహాయం చేయగలిగితే అది నిజంగా దయతో ఉంటుంది.

## కార్డియోమెటబోలిక్ పోర్ట్‌ఫోలియో విస్తరించిన గ్లెన్ మార్క్ ఫార్మా



ముంబై: రీసెర్చ్ ఆధారిత, గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఫ్జిఎల్‌టి2 ఇన్ హిబిటర్గా పేరొందిన ఎంపాగ్లిఫ్లోజిన్‌ను భారత్లో ప్రవేశపెట్టింది. ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్లయిన (ఎఫ్డీసీలు) - గ్లెంపా-ఎల్ (ఎంపాగ్లిఫ్లోజిన్ 10/25 ఎంజి + లినాగ్లిప్టిన్ 5 ఎంజి గ్లెంపా-ఎం (ఎంపాగ్లిఫ్లోజిన్ 12.5 ఎంజి + మెట్ ఫార్మిన్ 500/1000 ఎంజి )లతో పాటు ఈ ఔషధం గ్లెంపా (ఎంపాగ్లిఫ్లోజిన్ 10/25 ఎంజి ) బ్రాండ్ కింద ప్రవేశపెట్టబడింది.

ఇవి రిస్కు గల టీ2డీఎం పేషంట్లలో కార్డియోవాస్కులర్ పరమైన పరిణామాలను తగ్గించడంతో పాటు టీ2డీఎం గల వయోజనుల్లో చక్కెర స్థాయిలను నియంత్రించేలా ఈ ఔషధాలు రూపొందించబడ్డాయి.

ఎంపాగ్లిఫ్లోజిన్ అనేది అంతర్జాతీయంగా హెచ్ ఎఫ్, టీ2డీఎం మరియు సీవీడీతో పాటు టీ2డీఎం చికిత్సకు పేరొందింది. కార్డియోవాస్కులర్ మరియు రీనల్ భద్రత మొదలైన వాటికి సంబంధించి ఇది పలు ప్రయోజనాలు అందిస్తుంది6. ఈఎంపిపిఏ క్లినికల్ ట్రయల్ లో తీవ్రమైన కార్డియోవాస్కులర్ పరిణామాలు 14 శాతం తగ్గినట్లు వెల్లడైంది. తద్వారా అత్యధిక సీవీ రిస్కులు ఉన్న టీ2డీఎం పేషంట్ల పరిస్థితిని గణనీయంగా మెరుగుపర్చగలిగేదిగా ఎంపాగ్లిఫ్లోజిన్ నిరూపితమైంది.

కార్డియోవాస్కులర్ ప్రయోజనాలతో పాటు ఎంపాగ్లిఫ్లోజిన్ మరియు దాని కాంబినేషన్లు చాలా సమర్థవంతమైనవిగా కూడా అధ్యయనాల్లో నిరూపితమైంది. రోజుకు రెండు సార్లు ఎంపాగ్లిఫ్లోజిన్ (12.5 ఎంజీ) మరియు మెట్ ఫార్మిన్ (500/1000ఎంజీ) కాంబినేషన్ని తీసుకోవడం వల్ల టీ2డీఎం గల వారి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడానికి బరువు తగ్గడానికి (3 నుంచి 3.8 కేజీల వరకు), ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు తగ్గడానికి తోడ్పడినట్లు 24 వారాల అధ్యయనంలో వెల్లడైంది. ఈ ఫలితాలన్నీ ఎంతో కీలకమైనవి.

ఎంపాగ్లిఫ్లోజిన్ (10/25 ఎంజీ)ని లినాగ్లిప్టిన్‌తో (5 ఎంజీ) కలిపి తీసుకోవడం వల్ల పేషంట్లలో 1.24 శాతం మేర , బరువు (2 నుంచి 2.7 కేజీల వరకు), ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ తగ్గడానికి దోహదపడినట్లు మరో 24 వారాల అధ్యయనంలో వెల్లడైంది. రెండింటిలో ఏదో ఒక ఔషధాన్ని తీసుకోవడం కంటే రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనం చేకూరినట్లు వెల్లడైంది.

"భారత్ లో కార్డియోమెటబోలిక్ సంరక్షణకు సంబంధించి వినూత్నమైన చికిత్సలను అందుబాటు స్థాయిలో ఆవిష్కరించడంలో గ్లెన్మార్క్ ఘన చరిత్ర ఉంది. సీవీడీతో పాటు టీ2డీఎంను సమర్థంగా ఎదుర్కొనడంలో పేషంట్లకు, హెల్త్కేర్ నిపుణులకు సాధికారత కల్పించేందుకు సమగ్రమైన, చౌకైన సొల్యూషన్ను అందించాలన్న మా నిబద్ధతకు గ్లెంపా శ్రేణి ఆవిష్కరణ నిదర్శనంగా నిలుస్తుంది" అని గ్లెన్మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ మరియు హెడ్ ఆఫ్ ఇండియా ఫార్ములేషన్స్ బిజినెస్ అలోక్ మాలిక్ తెలిపారు.

# రాహుల్ గాంధీకి వియత్నాంలో ఏం పని..?

- " విదేశీ పర్యటనల్ని ప్రశ్నించిన బీజేపీ..
- జాతీయ భద్రతా ప్రశ్నల్ని లేవనెత్తిన బీజేపీ..

న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్నేయాసియా దేశమైన వియత్నాం వెళ్తున్నారు. అయితే, ఈ విషయంపై బీజేపీ అతడిని ప్రశ్నించింది. వివరాలు వెల్లడించకుండా రాహుల్ గాంధీ తరుచుగా వియత్నాం, ఇతర దేశాలకు పర్యటించడాన్ని శనివారం బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తికి ఇవి తగవని, "జాతీయ భద్రత" గురించి ఆందోళనను బీజేపీ లేవనెత్తింది.

బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "వియత్నాంలో న్యూ ఇయర్, వియత్నాంలో హెూలీ..? ఆయన వియత్నాంకు 22 రోజుల సమయం ఇచ్చారు. ఆయన తన సొంత నియోజకవర్గం రాయ్బరేలీకి కూడా అంత సమయం ఇవ్వలేదు" అని అన్నారు. రాహుల్ గాంధీకి వియత్నాం పట్ల ఉన్న అసాధారణ అభిమానంపై రవిశంకర్ ఆందోళన వ్యక్తం చేయగా, మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా జాతీయ భద్రత సమస్యల్ని లేవనెత్తారు.

రాహుల్ గాంధీ తరుకుగా విదేశీ పర్యటనల వివరాలను వెల్లడించాలని కాంగ్రెస్ని మాల్వియా కోరారు. "ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక పదవిలో ఉన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు, ఆయన అనేక రహస్య విదేశీ పర్యటనలు జాతీయ భద్రత గురించి తీవ్రమైన ప్రశ్నల్ని లేవనెత్తుతున్నాయి" అని అన్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సమయంలో కూడా ఆయన ఆ దేశానికి వెళ్లారు. 7 రోజుల సంతాప దినాలు ఉన్న సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లడం ఏంటని ఆ సమయంలో బీజేపీ ప్రశ్నించింది.



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాల్లో రాహుల్ గాంధీ న్యూఇయర్ వేడుకల కోసం వెళ్లారని బీజేపీ విమర్శించింది. బీజేపీ వాదనలపై స్పందించిన కాంగ్రెస్, రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనల్ని సమర్థించింది. ఆ దేశ ఆర్థిక నమూనా అధ్యయనం కోసం వెళ్లారని గతంలో చెప్పింది.

## అమృత్సర్ ఆలయంపై బాంబు దాడి

- ఆలయంపైకి బాంబులు విసిరిన గుర్తుతెలియని వ్యక్తులు
- పాక్ ఐఎస్ఐతో సంఘటనకు సంబంధం ఉందన్న పోలీసులు



పంజాబ్: శుక్రవారం అర్ధ రాత్రి పంజాబ్ అమృత్సర్ లోని ఓ దేవాలయంలో శక్తివంతమైన పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి కిటికీ అద్దాలు, గోడలు దెబ్బతిన్నాయి. ఖాండ్వాలా ప్రాంతంలోని ఠాకూర్ ద్వార ఆలయం వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ప వచ్చి, ఆలయంపై పేలుడు పదార్థాలు విసిరి పారిపోతున్న దృశ్యాలు అక్కడి సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి.

ఆలయ పూజారి తెల్లవారుజామున 2 గంటలకు దాడి గురించి పోలీసులకు సమాచారం అందించారని అమృత్సర్ పోలీస్ కమిషనర్ గురుప్రీత్ సింగ్ భుల్లార్ ధృవీకరించారు. సీనియర్ పోలీస్ అధికారులు, ఫోరెన్సిక్ టీమ్స్ సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించాయి. ఈ ఘటనకు పాకిస్తాన గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ)తో సంబంధం ఉందని కమిషనర్ భల్లార్ అన్నారు. పంజాబ్లో అల్లర్లు సృష్టించడానికి పాక్ ఐఎస్ఐ మన యువతను ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. ఇలాంటి కేసుల్లో ఇరుక్కుని యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఘటనకు కారణమైన వారిని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

ఈ దాడి పంజాబ్లో రాజకీయ దుమారానికి కారణమైంది. రాష్ట్రంలోని ఆప్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. శిరోమణి అకాలీదళ్ ఈ దాడిని తీవ్రమైన, సున్నితమైన సంఘటనగా అభివర్ణించింది. ఇది ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని చెప్పింది. బీజేపీ నేత రణవీత్ సింగ్ బిట్టూ మాట్లాడుతూ.. ఆలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, శాంతిభద్రతల పర్యవేక్షణలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

ఈ ఘటనపై సీఎం భగవంత్ మాన్ స్పందించారు. "పంజాబ్లో శాంతిని దెబ్బతీసేందుకు ఎల్లప్పుడూ అనేక ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. మాదకద్రవ్యాలు, గ్యాంగ్స్టర్లు,దోపిడీ దానిలో భాగమే, పంజాబ్ ఒక కల్లోలిత రాష్ట్రంగా మారిందని చూపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హెూలీ పండుగ సమయంలో, ఇతర రాష్ట్రాల్లో, ఊరేగింపుల సమయంలో పోలీసులు లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. కానీ పంజాబ్లో అలాంటివి జరగవు. పంజాబ్లో శాంతిభద్రతల పరిస్థితి బాగుంది" అని అన్నారు.

## మతోన్మాదంతో మాట్లాడితే అబద్ధాలు నిజాలైపోవు...

### పాక్ను ఎండగట్టిన భారత్



యునైటెడ్ నేషన్స్: అంతర్జాతీయ వేదికగా భారత్పై నిందలేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్కు మరోసారి భంగపాటు తప్పలేదు. సంబంధం లేని అంశాల్లోకి జమ్మూకశ్మీర్ ప్రస్తావనను తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా బదులిచ్చింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వం అని దుయ్యబట్టింది. ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేరని, సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చురకలంటించింది.

అంతర్జాతీయ ఇస్లామోఫోబియా నిర్మూలన దినం సందర్భంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఓ సమావేశం నిర్వహించారు. ఇందులో పాకిస్థాన్ ప్రతినిధి, ఆ దేశ విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి తెహ్మినా జంజువా మాట్లాడుతూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ పాక్ తీరును ఎండగట్టారు.

"అలవాటు మాదిరిగానే భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్పై పాక్ ప్రతినిధి అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. ఇలా పదే పదే అవాస్తవాలు చెప్పినంత మాత్రాన.. వారి వాదన నిజమైపోదు. ఈ వ్యాఖ్యలతో వారు చేస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. ఆ దేశ మతోన్మాద మనస్తత్వం ఏంటో అందరికీ తెలుసు. ఇలాంటి కుటిల ప్రయత్నాలు జమ్మూకశ్మీర్ వాస్తవ అంశాలను ఎన్నటికీ మార్చలేవు. అది ఎప్పటికీ భారత్లో అంతర్భాగమే" అని హరీశ్ స్పష్టంచేశారు. భారత్ వైవిధ్యత, బహుళత్వాన్ని గౌరవిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో మత వివక్ష ఎక్కడున్నా న్యూదిల్లీ తన వాదనను వినిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇటీవల కూడా భారత్పై పాక్ నోరుపారేసుకున్న సంగతి తెలిసిందే. బలూచిస్థాన్లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై ఆ దేశ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ మాట్లాడుతూ.. న్యూదిల్లీపై నిందలు వేశారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. ఉగ్రవాదానికి మూలం ఎక్కడుందో యావత్ ప్రపంచానికి తెలుసని దాయాదిని దుయ్యబట్టింది. అంతర్గత సమస్యలు, వైఫల్యాలకు ఇతరులను నిందించేబదులు పాకిస్థాన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికింది.

## కాంగ్రెస్ హయాంలో 7 రోజులు జైల్లో ఉన్నా: అమిత్షా



గువాహటి: అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని, తనపట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డెర్గావ్లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని అమిత్ షా గుర్తు చేసుకున్నారు.

"అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు కూడా" అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని అమిత్ షా దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని చెప్పారు. 10 వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు.

ఈ పోలీసు అకాడమీకి లచినత్ బర్ఫుకన్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలుల సామ్రాజ్యకాంక్షను, వారి దాష్టీకాలను ఎదుర్కొన్న వారిలో లచిత్ బర్ఫుకన్ ఒకరు. ఆయన చరిత్ర కేవలం అస్సాంకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అమిత్ షా అన్నారు.

## తమిళ సినిమాల డబ్బింగ్పై పవన్ వ్యాఖ్యలు.. స్పందించిన డీఎంకే



త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వం మధ్య పెనువివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ డీఎంకే తీరును ఆక్షేపించారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నప్పుడు.. తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలకు డీఎంకే అధికార ప్రతినిధి డాక్టర్ సయీద్ హాఫీజుల్లా స్పందిస్తూ పవన్ విమర్శలను తోసిపుచ్చారు. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని ఆయన తప్పుగా అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు.

"వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలు నేర్చుకోవడాన్ని మేం ఎన్నడూ అడ్డుకోలేదు. ఆసక్తి ఉన్నవారు నేర్చుకోవడం కోసం ఇప్పటికే మా రాష్ట్రంలో హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నాం. కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో మా రాష్ట్ర ప్రజలపై బలవంతంగా హిందీ భాషను రుద్దుతోంది. దీన్ని మేం వ్యతిరేకిస్తున్నాం" అని డీఎంకే ప్రతినిధి వెల్లడించారు.

ఈ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత టీకేఎస్ ఎళన్గోవన్ మాట్లాడుతూ.. "1938 నుంచే తమిళులపై హిందీ భాష బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ద్విభాషా విధానాన్నే అమలుచేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించుకున్నాం. విద్యా నిపుణుల సలహాలు, సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం. అంతేగానీ.. సినీనటులు, రాజకీయ నాయకుల అభిప్రాయాలతో ఏకీభవించాల్సిన అవసరం లేదు. 1968లో ఆ బిల్లు పాస్ అయినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరు. తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఉండొచ్చు" అని విమర్శించారు. మరోవైపు భాజపా నేతలు పవన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో పవన్ మాట్లాడుతూ.. త్రిభాషా వాదన సరికాదని, భారతదేశానికి బహుభాషలే కావాలని స్పష్టంచేశారు. "దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. అలాంటప్పుడు తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ చేయొద్దు. మీకు డబ్బులేమో ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల నుంచి కావాలా? హిందీ మాత్రం వద్దా? ఇదేం న్యాయం? లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గిపోతుందంటూ ప్రకటనలు చేస్తున్నవారు.. నిజంగా అవి తగ్గుతాయో లేదో చర్చకు పెట్టాలి. అంతే తప్ప రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా?' అంటూ పవన్ నిలదీశారు.

## హిందీని రుద్దడాన్ని నేను వ్యతిరేకించాను!

### మరోసారి భాషా వివాదంపై స్పందించిన పవన్ కళ్యాణ్



అమరావతి: హిందీ భాషా గురించి కొనసాగుతున్న వివాదం గురించి తెలిసిందే. తమపై హిందీని బలవంతంగా కేంద్రం రుద్దుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. అలాంటిదేం లేదని కేంద్ర ప్రభుత్వం అంటోంది. ఈ క్రమంలో శుక్రవారం పిఠాపురంలో జరిగిన జనసేన 12వ ఆవిర్భావ సభలో ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందీ భాషను వ్యతిరేకించడంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. హిందీని వ్యతిరేకించేవారు తమ సినిమాలను హిందీలోకి ఎందుకు డబ్ చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు. అన్ని భాషలు అవసరమే అంటూ పరోక్షంగా తమిళనాడు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ క్రమంలో పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ గా డీఎంకే పార్టీ నేతలు కూడా స్పందించారు. తాము హిందీని ద్వేషించడం లేదని, తమపై బలవంతంగా రుద్దడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామంటూ పేర్కొన్నారు. దీంతో పవన్ కళ్యాణ్ మరోసారి హిందీ భాష వివాదం గురించి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదా ఒక భాషను గుడ్డిగా వ్యతిరేకించడం, రెండూ మన భారతదేశ జాతీయ, సాంస్కృతిక ఏకీకరణను సాధించడంలో ఉపయోగపడవు. నేను ఎప్పుడూ హిందీని ఒక భాషగా వ్యతిరేకించలేదు. దానిని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే నేను వ్యతిరేకించాను. NEP(నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ) 2020లో హిందీని తప్పనిసరి చేయలేదు, దానిపై తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. నెప్ 2020 ప్రకారం, విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏవైనా రెండు భారతీయ భాషలను (వారి మాతృభాషతో సహా) నేర్చుకునే వెసులుబాటు ఉంది. వారు హిందీ వద్దనుకుంటే, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా ఏదైనా ఇతర భారతీయ భాషను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే సాధికారత కల్పించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడటానికి దీన్ని రూపొందించారు. రాజకీయ అజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడంతో పాటు పవన్ కళ్యాణ్ తన వైఖరిని మార్చుకున్నాడు అనడం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. ప్రతి భారతీయుడికి భాషా స్వేచ్ఛ, విద్యా ఎంపిక అనే సూత్రానికి జనసేన పార్టీ దృఢంగా కట్టుబడి ఉంది." అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## 4 శాతం ముస్లిం కోటాపై వివాదం

- కర్ణాటక ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు
- ఈ రిజర్వేషన్లు కేవలం ముస్లింలకే కాదని డీకే శివకుమార్ క్లారిటీ



బెంగళూరుః కర్ణాటక క్యాబినెట్ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రాజెక్టుల్లో ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంపై బీజేపీ విరుచుకుపడుతోంది. ముస్లిం వర్గాన్ని సంతృప్తి పరచడానికి, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని, కాంగ్రెస్ ముస్లిం లీగ్ అంటూ బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.

అయితే, బీజేపీ నుంచి విమర్శలు వచ్చినప్పటికీ 4 శాతం రిజర్వేషన్లకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మద్దతు ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఈ విషయంలో మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కోటా ఉద్యోగాలకు, విద్యకు కాదు, ఇది కాంట్రాక్టర్ల కోసమని, రూ. 1 కోటి విలువైన ప్రభుత్వ ప్రాజెక్టులకు బిడ్డింగ్ వేయడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. 4 శాతం ముస్లింలకు మాత్రమే అనే దానిని డీకే శివకుమార్ ఖండించారు. ఇది ముస్లింలకు మాత్రమే కాకుండా, అన్ని మైనారిటీ, వెనకబడిన తరగతులకు కూడా వర్తిస్తుందని హుబ్బళ్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. శుక్రవారం, సీఎం సిద్ధరామయ్య రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ ప్రకటించారు. కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ (KTPP) చట్టానికి సవరణ ద్వారా ఈ రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ల మాదిరిగానే ముస్లింలకు కాంట్రాక్టు పనులలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మైనారిటీ నాయకులు అభ్యర్థన సమర్పించారు. దీని తర్వాత సిద్ధరామయ్య నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిల్లుపై చర్చించారు.

## ఏప్రిల్ 1 నుంచి మహిళలకు ఉచితంగా ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణం

### నిర్ణయాన్ని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా



జమ్మూ కశ్మీర్: జమ్మూ కశ్మీర్లోని మహిళలకు ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వ రంగ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అందించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. మహిళలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారి మౌలిక స్వేచ్ఛను పెంచడం దీని లక్ష్యం. మార్చి 8న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో తన ప్రభుత్వ తొలి బడ్జెట్ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఒమర్ అబ్దుల్లా ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చు తగ్గడమే కాకుండా, వారి దైనందిన జీవన విధానానికి సౌలభ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సదుపాయం మహిళల ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, వారికి మరింత స్వేచ్ఛ, అవకాశాలను అందించనుందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ నిర్ణయాన్ని జమ్మూ కశ్మీర్ మహిళలు హర్షిస్తున్నారు. ఉచిత ప్రయాణం ఆర్థికంగా కొంత ఊరట కలిగిస్తుందని పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడంలో నాణ్యత, భద్రతను తప్పకుండా కాపాడాలని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక పోతే, 2011 జనాభా లెక్కల ప్రకారం, జమ్మూ కశ్మీర్లో మహిళల జనాభా 59లక్షలు. ఇది గడిచిన 14ఏళ్లలో మరింత పెరిగింది. అంతేకాదు, రాష్ట్రంలో మహిళా సాక్షరత శాతం కూడా పెరుగుతోంది. దీంతో ఉద్యోగాలు, విద్య కోసం మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ బస్సుల ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు అధికారులు. అయితే,ఈ విషయంపై SRTC జనరల్ మేనేజర్ షౌకత్ అహ్మద్ మాట్లాడుతూ.. ఆదాయ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలానే, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు కూడా తమ వ్యాపారంపై దీని ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

మొత్తానికి సర్కారీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఖచ్చితంగా ప్రయోజనకరమైనదే. అయితే, దీని వల్ల ప్రభుత్వ రవాణా సంస్థలు, ప్రైవేట్ బస్సుల ఆదాయంపై ప్రభావం పడనుంది. ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఆదాయ నష్టాన్ని భర్తీ చేస్తుందని సంబంధిత యాజమాన్యాలు భావిస్తున్నాయి. ఈ పథకం మహిళల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు, వారి భద్రతపై కూడా దృష్టి పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానున్న ఈ ఉచిత ప్రయాణ విధానం ఎలా ప్రభావం చూపుతుందో చూడాలిమరి.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 42% కేటాయించాలి

- గత పది సంవత్సరాలలో బీసీలకు కేవలం 6% బడ్జెట్ కేటాయించారు
- రెండు శాతం లోపే ఖర్చు చేశారు
- ఈ 6% లోనే బతుకమ్మ చీరలు, రైతుబంధు, అన్ని బీసీ కులాల ఫెడరేషన్లకు ప్రభుత్వాలు విధించిన ఎంగిలి మెతుకులు
- బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించిన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు
- అన్ని సామాజిక వర్గాలకు వనరుల పంపిణీ రాహుల్ గాంధీ ధ్యేయం: మధుయాష్కి గౌడ్
- బీసీల శత్రువు బిజెపి ఈరపత్రి అనిల్ కుమార్
- బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే జాజుల శ్రీనివాస్ గౌడ్
- కాన్సిరాం బాటలో పయనించాలి: చామకూర రాజు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ లో బీసీలకు 42 శాతం వాటా కేటాయించాల్సిందేనని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు డిమాండ్ చేశారు. శనివారం నాడు సాయంత్రం బేగంపేటలోని ప్లాజా హెూటల్లో రాష్ట్ర బడ్జెట్ బీసీల వాటా సబ్ ప్లాన్ ఆవశ్యకత పై నిర్వహించిన సెమినార్లో గత పది సంవత్సరాలుగా బీసీలకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. గత 10 సంవత్సరాలలో బీసీ ఫెడరేషన్లకు, బిసి విద్యార్థులకు, బతుకమ్మ చీరలకు, రైతు బందుకు వివిధ రంగాల్లో బీసీలకు కేటాయించిన బడ్జెట్, చేసిన ఖర్చులు లెక్కలతో సహా వివరించారు. బీసీల జనాభా 60 శాతం ఉంటే బడ్జెట్ వాటా ఆరు శాతం కేటాయించారు అని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఆర్థికంగా ఎదగడానికి ఏమాత్రం ప్రోత్సాహం ఇవ్వడంలేదని దీనితో బీసీలు ఆర్థికంగా చితికిపోయి అత్యంత పేదరికం లో జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఎంబీసీ కార్పొరేషన్కు 3850 కోట్లు కేటాయించి 19 కోట్లు ఖర్చు పెట్టడం ఎంత అన్యాయం అర్థం చేసుకోవాలన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోటోకాల్ కు నెలసరి అయ్యే ఖర్చులు ఎంబిసి కార్పొరేషన్ 10 ఏళ్లలో కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం హామీ ఇచ్చిన విధంగా బడ్జెట్ వాటా కేటాయిం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకోవడం తోపాటు తెలంగాణలో వనరులు అన్ని సామాజిక వర్గాలకు వారి జనాభా వాటా ప్రకారం పంపిణీ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ధ్యేయం అన్నారు. ఆ దిశగా అధిష్టానానికి ఇక్కడి బడ్జెట్ వివరాలు పూర్తి వివరాలతో అందిస్తానని చెప్పారు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరపత్రి అనిల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని అన్నారు. బీసీలకు బిజెపి శత్రువు అని ఆయన ఆధారాలతో సహా వివరించారు. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లు పాలకులుగా మారాలని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రావాల్సిన 42 శాతం వాటా తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మూడు తీర్మానాలు చేశారు. బీసీలకు కాంట్రాక్ట్ లలో 42 శాతం రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్ తేవాలని, బడ్జెట్లో 42% వాటా ఇవ్వాలని మూడు తీర్మానాలు చేశారు. సభికుల అర్షధ్వానాల మధ్య ఆమోదింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మురళి మనోహర్, ఒకలాభరణం కృష్ణమోహన్,



ప్రసన్న హరికృష్ణతో పాటు కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు కె వి గౌడ్, అవ్వరు వేణులతో పాటు కుందారం గణేష్ చారి, విక్రం గౌడ్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజ్, విశ్వనాధుల పుష్పగిరి, ఘోర శ్యాంసుందర్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## క్షిపణిని ప్రయోగించి.. ఐసిస్ అగ్రనేతను అంతం

ఉగ్రవాద కట్టడిలో అమెరికాకు భారీ విజయం లభించింది. ఇస్లామిక్ స్టేట్ గ్లోబల్ ఆపరేషన్స్ చీఫ్ అబ్దుల్లా మక్కీ ముస్లిహ్ అల్ రిఫాయ్ అలియాస్ అబు ఖదీజాను అగ్రరాజ్యం మట్టుబెట్టింది. ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సంయుక్త సహకారంతో ఇరాక్లో జరిపిన ఆపరేషన్లో అతడిని క్షిపణి ప్రయోగించి హతమార్చింది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసింది. మార్చి 13న జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్ వివరాలు తాజాగా బయటికొచ్చాయి. అబు ఖదీజా కారులో వెళ్తుండగా అమెరికా దళాలు క్షిపణి ప్రయోగించింది. దీంతో ఘటనాస్థలంలోనే అతడు మరణించాడు. అతడితో పాటు మరో ఐసిస్ ఉగ్రవాది కూడా చనిపోయినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాడి అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరి శరీరాలకు సూసైడ్ బాంబులు అమర్చి ఉన్నాయని, మరిన్ని ఆయుధాలు కూడా వెంట ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. గతంలో ఓ ఆపరేషన్ నుంచి అబు ఖదీజా త్రుటిలో తప్పించుకోగా.. అప్పట్లో అతడి డీఎన్ఏ నమూనాను సేకరించారు. దాని ఆధారంగా తాజాగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి ఖదీజా మృతిని ధ్రువీకరించారు.

## తమిళం మధురమైన భాష: కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



చెన్నై: కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమిళం మధురమైన భాషని అన్నారు. శనివారం ఆయన తమిళనాడులోని శ్రీపెరుంబుదూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రూ.1,112 కోట్లతో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "తమిళం చాలా మధురమైన భాష. మనమంతా తమిళ సంస్కృతిని గౌరవిస్తున్నాం. దేశానికి, ఈ ప్రపంచానికి అందిన ఆస్తుల్లో అదొకటి. ఆ విషయంలో మనమంతా గర్వపడాలి. అలాగే అన్ని భారతీయ భాషలను ఆస్వాదిద్దాం. మన ప్రధాని అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారు. ప్రతిభాషకు ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉండేలా చూసుకోవాలి. అదే సమయంలో మన మధ్య స్నేహాలు, సంబంధాలకు దెబ్బతినకుండా ఉండేలా చూసుకోవాలి. మొత్తంగా మనదేశాన్ని ఐక్యంగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుకోవడం, ప్రపంచం మన శక్తిని గుర్తించేలా చూసుకోవడం వంటి లక్ష్యాలను కలిగి ఉండాలి" అని మంత్రి అన్నారు. జాతీయ విద్యా విధానంలోని (ఎన్ఈపీ-2020) త్రిభాషా సూత్రంపై రాజకీయ దుమారం రేగుతోంది. కొత్త విధానంలో భాగంగా మూడు భాషలను విద్యార్థులు నేర్చుకోవాల్సిందేనని, అందులో రెండు భారతీయ భాషలుండాలని కేంద్ర ప్రభుత్వం అంటుండగా.. హిందీని అందరిపై రుద్దడానికే కేంద్రం దీనిని తెరపైకి తెచ్చిందని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ విషయంలో తమిళనాడు అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఈ నేపథ్యంలో త్రిభాషా సూత్రంపై దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.




# పునః ప్రారంభం

## ప్రధాని మోడీ మరోమారు ఏపికి రాక
## ఇప్పటికే పెద్ద ఎత్తున రాజధానికి నిధుల కేటాయింపు

**ఆటంకాలు దాటుకుని.. అవకాశాలు సృష్టించుకుని..కాల పరీక్షను తట్టుకుని..కలల్ని నిజం చేసేలా..చరిత్ర సృష్టించేలా..సరికొత్తగా వస్తోంది అమరావతి.. ప్రధాని చేతుల మీదుగా రీలాంచ్ కు రెడీ అవుతోంది. అవును ఆంధ్రుల కలల రాజధానికి కొత్త రెక్కలు వచ్చేశాయ్. ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవ్. అడ్డంకులు అసలే లేవు. గ్రహణాలన్నీ వీడిపోయాయ్. రోడ్ మ్యాప్ క్లియర్ గా ఉంది. టార్గెట్ కనిపిస్తూనే ఉంది. అందాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయి. చేయాల్సిన పనులు ఖరారయ్యాయ్. కలల్ని సాకారం చేస్తూ అద్భుతమైన, అందమైన రాజధాని అమరావతి సాక్షాత్కారం చేసుకునేందుకు రీస్టార్ట్ అవుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ఇన్వెస్ట్ చేస్తేనే రిటర్న్స్ వస్తాయి. అందులోనూ రాజధాని వంటి నగరమైతే ఒక అవకాశాల గని మాదిరిగా ఉంటుంది. ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. అంతే మిగితాదంతా ఆటోమేటిక్ గా వస్తూనే ఉంటుంది. ఇప్పుడు ఏపీ కలల రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరగబోతోంది. స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా ఘనంగా రీలాంఛ్ కాబోతోంది. ఒక్కసారి పనులు మొదలు పెట్టి మూడేళ్లలో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది. అమరావతి పనులను రీ లాంఛ్ చేయబోతున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిధుల సమీకరణ నుంచి .. టెండర్ల వరకూ చాలా పనులను చక్కబెట్టారు. ఇప్పుడు అధికారికంగా పనులు ప్రారంభించాల్సి ఉంది. ఈ పనుల ప్రారంభానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీని పిలుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. గతంలోనూ ఆయనే శంకుస్థాపనకు వచ్చారు. అప్పట్లో పునాదల వరకూ జోరుగా సాగిన పనులు.. వైసీపీ రావడంతో ఆగిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రారంభమవుతున్నాయి.

**రాజధాని ఒక భావోద్వేగం, అంతకు మించి సెంటిమెంట్**

రాజధాని అన్నది ఎవరికైనా ఒక సెంటిమెంట్. ఒక భావోద్వేగం. అంతకు మించి అస్తిత్వానికి ప్రతీక. అలాంటిది ఏపీ దగ్గర పదేళ్లు గడిచినా రాజధాని అంటూ ఏదీ లేకపోవడం పెద్ద లోటు. దీన్ని 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం కొంత వరకు ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత 2019 నుంచి 2024 మధ్య జగన్ హయాంలో పూర్తిగా ఆగిపోయింది. ఆర్థిక భారమంటూ చెప్పడం, మూడు రాజధానులంటూ మాట్లాడడంతో అమరావతి పనులు పూర్తిగా అటకెక్కాయి. చివరికి రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి రిపీట్ కాకుండా కూటమి ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. ఈసారి కేంద్రం నుంచి కూడా పూర్తి సహాయ సహకారాలు అందుతుండడంతో నిధులు కూడా ఎప్పటికప్పుడు వస్తున్నాయ్. పనుల విషయంలో టెండర్లు కూడా ఖరారవుతున్నాయి.



**అమరావతికి అన్నీ మంచి శకునాలే**

అమరావతికి ఇప్పుడు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయి. 2028 నాటికి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అన్ని పనులను మరికొద్ది రోజుల్లోనే ఒకేసారి మొదలు పెట్టి రాజధాని నిర్మాణ పనుల్ని రీలాంఛ్ చేయబోతోంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పనుల్ని అట్టహాసంగా మొదలు పెట్టబోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ఆంధ్రుల ఆశల్ని సజీవంగా ఉంచుతూ సరికొత్త రాజధానిని ఆవిష్కరించేందుకు పెద్ద ముందడుగు పడబోతోంది. ఇక ఒక్కసారి పని మొదలైందంటే ఆగేదే లేదు. ఎక్కడా తగ్గేదే లేదు. 2028 దాకా నాన్ స్టాప్, అన్ స్టాపబుల్ అంతే.

**అమరావతి పేరుకు ఓ బ్రాండ్, స్టామినా**

నిజానికి అమరావతి కాల పరీక్షకు తట్టుకుని నిలబడింది. గతంలో చేపట్టిన నిర్మాణాలు స్ట్రాంగ్ గానే ఉన్నాయని టెక్నికల్ కమిటీలు తేల్చాయి. అందుకే వాటి పనుల్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుంది. అటు చంద్రబాబు సర్కార్ కూడా ఈసారి గట్టి సంకల్పమే తీసుకుంది. అటు చూస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా పూర్తిగా ఉండడంతో కచ్చితంగా రాజధానిని నిర్మించి నిలబెట్టి జనం ముందు ఉంచేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. అమరావతి అంటే తిరుగులేనిది. ఈ పేరుకు ఓ బ్రాండ్ ఉంది. స్టామినా ఉంది. అంతకు మించి హిస్టరీ ఉంది. ఎవరు వచ్చినా.. ఇంకెవరు పాలించినా.. రాజధానిగా అమరావతి చెరిగిపోని ముద్ర వేయబోతోంది. చరిత్ర సృష్టించబోతోంది. ఎన్ని కాలాలైనా సగర్వంగా చెప్పుకునేలా ఉం డబోతోంది.

***58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు***

రాజధాని ఈ ప్రాంతంలోనే ఏర్పాటవుతుందని చెప్పడమే తరువాయి. 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగం వృధాగా పోలేదు. వారి పోరాటాలు వృధా అవలేదు. రాజధాని నిర్మాణం కోసం 64 వేల కోట్లు అవసరమవుతున్నాయ్. ఈ నిధులతో ఒక అడగు ముందుకు పడితే మిగితా పనులన్నీ వెంట వెంటనే జరగడం ఖాయమే. ఇది సస్టైనబుల్ ప్రాజెక్ట్. రాజధాని అన్నది అవకాశాలను సృష్టిస్తుంది. ఉపాధిని పెంచుతుంది. సౌకర్యాలు తీసుకొస్తుంది. సంపదను సృష్టిస్తుంది. అంటే పెట్టిన ఖర్చు తీరడమే కాదు.. అంతకు మించి ఎవరూ ఊహించని ప్రయోజనాలను రాజధాని అందించబోతోంది.

**అసలు వచ్చే నిధుల లెక్క ఏంటి?**

ఏపీ అడగడమే తరువాయి.. కేంద్రం అన్నీ సమకూరుస్తోంది. మధ్యలో ఉండి రుణాలు ఇప్పిస్తోంది. రాజధాని కోసం చేసే అప్పుల్ని %ఖీ=దీవీ% నుంచి తప్పిస్తోంది. రుణాలు వస్తున్నాయ్.. టెండర్లు ఖరారవుతున్నాయ్. అటు అమరావతి స్పెషాలిటీస్, అభివృద్ధి, క్యాపిటల్ బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్లనూ నియమిస్తున్నారు. క్యాబినెట్ మీటింగ్ లో ఆమోద ముద్ర పడడం, పనులు మొదలవడమే తరువాయి. అసలు వచ్చే నిధుల లెక్క ఏంటి? ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ఎలా ఉంది?

**అమరావతికి మోదీ సంపూర్ణ సహకారం**

అమరావతి మళ్లీ దిగ్విజయంగా పట్టాలెక్కుతోందంటే దానికి కారణం ఖచ్చితంగా ప్రధాని మోదీనే. వైసీపీ పదేళ్ల పాలన తర్వాత రాష్ట్రం నెత్తిన పది లక్షల కోట్లకుపైగా అప్పు పడింది. చిన్న ఖర్చు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. అలాంటి సమయంలో అమరావతి కోసం నిధులు కేటాయించలేరు. కానీ మోదీ మాత్రం అండగా నిలిచారు. వివిధ రకాల రుణ సదుపాయాలతో మొత్తంగా యాభై వేలకోట్ల వరకూ నిధులు అందుబాటులోకి వచ్చేలా చేశారు. ఇది అసాధారణమైన సాయమే. అది మోదీ వల్లనే సాధ్యం అయింది.

**అమరావతికి కేంద్రం అండదండలూ ఎప్పుడూ అవసరమే !**

అమరావతి సస్టెయినబుల్ ప్రాజెక్టు. అందులో సందేహం లేదు. నిర్మాణం సజావుగా సాగినప్పుడు ఓ రాష్ట్ర రాజధానిలో ఉండాల్సిన సౌకర్యాలన్నీ సమకూరినప్పుడు ..ఉపాధి కేంద్రంగా మారినప్పుడు..ఈ సస్టెయినబుల్ అనే పదానికి సరైన అర్థం వస్తుంది. అలా జరగాలంటే.. కేంద్ర ప్రభుత్వ సాయం తప్పని సరి. అందుకే నరేంద్రమోదీ మరోసారి పనుల్ని రీలాంఛ్ చేస్తే శరవేగంగా పూర్తి చేసే అవకాశం కూడా లభిస్తుంది.

**నెక్స్ జెనరేషన్ క్యాపిటల్ సిటీ అమరావతి**

పీపుల్స్ క్యాపిటల్ అని రాజధాని అమరావతికి క్యాప్షన్ ఇచ్చారు. అంటే అందరినీ అక్కున చేర్చుకునేలా ఉపాధి అవకాశాలు పెంచేలా, ప్రపంచంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా ఉండేలా డిజైన్ చేశారు. మోస్ట్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో పాటు మెరుగైన మౌలిక వసతులు రాబోతున్నాయి. నెక్ట్ జెనరేషన్ క్యాపిటల్ సిటీ ఎలా ఉంటుందో అమరావతి పూర్తయ్యాక చూస్తే తెలుస్తుంది. నిజానికి రాజధాని నిర్మాణం ఎవరికీ రాని, చాలా అరుదైన అవకాశం. దీన్ని సీఎం చంద్రబాబు సంపూర్ణంగా పూర్తి చేసేలా బాధ్యత భుజానికెత్తుకున్నారు. కలల రాజధానిని సాకారం చేసి చూపిస్తామన్నారు.

**రూ. 40వేలకోట్ల నిర్మాణ పనులకు అనుమతి**

అమరావతిలో 40 వేల కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన %జ=ణూ% సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉంది. 73 పనులకు సీఆర్డీఏ నుంచి అనుమతి వచ్చింది. 63 పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటి విలువ 39,678 కోట్లుగా ఉంది. అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం మొత్తంగా 64 వేల 721 కోట్లు అవసరం కానున్నాయి. వివిధ రకాల ఆదాయ మార్గాల ద్వారా అమరావతి పనులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసి పెట్టుకుంది.



**వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు రూ.13,400 కోట్ల రుణం**

అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు కలిపి 13 వేల 400 కోట్ల రూపాయల రుణం ఇస్తుండగా, %ఖఖీజొ% బ్యాంక్ 5 వేల కోట్ల రూపాయల రుణం ఇస్తోంది. అటు హడ్కో 11 వేల కోట్లు అప్పుగా ఇవ్వబోతోంది. అయితే ఈ అప్పులను %టతీఎఎ% పరిధిలోకి తీసుకురాబోమని కేంద్రం తాజాగా పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలో లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు.

**ప్రత్యేక గ్రాంట్ కింద కేంద్రం రూ.1500 కోట్లు**

అటు 1,500 కోట్లను ప్రత్యేక సాయంగా.. గ్రాంట్గా ఆంధ్రప్రదేశ్కు కౌంటర్ పార్ట్ ఫండింగ్ సమకూర్చాలని కేంద్రం డిసైడ్ అయింది. ఇవి కాకుండా మార్ట్ గేజ్, లీజుల ద్వారా వివిధ సంస్థల నుంచి అమరావతి నిర్మాణానికి నిధులు సేకరించనుంది ఏపీ. రెండేళ్లలో మెయిన్ రోడ్లు, మూడేళ్లలో ఇంటర్నల్ రోడ్లు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకున్నారు. అసెంబ్లీ, హైకోర్టు మూడేళ్లలో పూర్తి చేయబోతున్నారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో పూర్తిచేయనున్నారు.

**2014-19లో 131 సంస్థలకు 1,277 ఎకరాలు**

2014-19లో 131 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థలకు 1,277 ఎకరాలు ఇచ్చారు. అయితే గత ఐదేళ్లు రాజధాని నిర్మాణం జరగకపోవడంతో ఆ సంస్థల్లో కొన్ని వెనక్కు వెళ్లాయి. భవనాలు నిర్మించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపలేకపోయాయి. ఇందులో ఆర్బీఐ, బిట్స్ పిలానీ సహా కీలక సంస్థలెన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కదలిక వస్తోంది. తాజాగా 31 సంస్థలకు 629 ఎకరాలు భూమి ఇచ్చారు. గత ప్రభుత్వం ఆర్-5 జోన్లో 50 వేల మందికి ఒక సెంటు భూమి అమరావతిలో ఇచ్చింది. అయితే వారికి వేరేచోట భూమి కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం అంటోంది.

**ఏప్రిల్ నుంచి అమరావతిలో 20 వేల మందికి పని**

కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లో సమస్యలు పరిష్కరించి టెండర్లు ఆహ్వానించిన పరిస్థితి ఉంది. దీన్ని ప్రయారిటీగా తీసుకోవడంతోనే ఇదంతా జరుగుతోంది. ఈనెల 17న జరిగే కేబినెట్లో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు. ఏప్రిల్ నెల నుంచి అమరావతి అభివృద్ధి పనుల్లో 20 వేల మంది పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బిడ్జ్ సహా ఇంకెన్నో రాబోతున్నాయి. ఈ పనులన్నిటికీ ప్రధాని మోడీ రీలాంఛ్ చేయడం ద్వారా నాన్ స్టాప్ గా జరగబోతున్నాయి. అటు రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తారు.

**అమరావతి పూర్తయితే పెరగనున్న భూముల వాల్యూ**

అంతే కాదు.. అమరావతి నిర్మాణం పూర్తయితే ఇక్కడి భూముల వాల్యూ విపరీతంగా పెరుగుతుంది. అప్పటికే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న భూములకూ విలువ భారీగా పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అవసరాలు పెరుగుతాయి. లాండ్ అవసరం ఉంటుంది. వాటికి భూముల్ని విక్రయించడం ద్వారా ఆదాయన్ని పెంచుకోవడం, లోటు పూడ్చుకోవడం, రుణాల తిరిగి చెల్లింపు చేయడం ఇవన్నీ సాధ్యం చేసుకునేలా ప్రభుత్వం పకడ్బందీ ఆలోచనతో ఉంది. సో ప్లాన్ రెడీగా ఉంది. నిధులు రెడీ అవుతున్నాయి. అమరావతి 2.0 సాకారమవడమే మిగిలి ఉంది. దాన్ని పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం రెడీ అంటోంది.




### అమరావతికి మొదటి నుంచి అనుకూలమే !

ప్రధాని మోదీ అమరావతికి మొదటి నుంచి అనుకూలమే. 2014-19 మధ్య పూర్తి స్థాయి సహకారం ఇచ్చారు. అయితే అప్పట్లో నిధుల విషయంలో విమర్శలు వచ్చాయి. కానీ అప్పట్లో అంచనాలు ఎక్కువగా పెట్టుకోవడం వల్ల ఆ సమస్య వచ్చింది. అమరావతి సాగుతున్న కొద్దీ నిధులు అందుబాటులోకి వచ్చే సాయం చేయాలని అనుకున్నారు. ప్రపంచబ్యాంక్ సహా పలు సంస్థల నిధులు వచ్చేందుకు సాయం చేశారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి నిధులు అవసరం లేదని నేరుగా లేఖలు రాశారు. ప్రజలు ఎన్నుకున్న ఓ ప్రభుత్వం ఇలా లేఖలు రాస్తే కేంద్రమైనా.. ఏం చేస్తుంది?. బలవంతంగా అమరావతి కట్టమని ఒత్తిడి చేయలేదుగా . వైసీపీ విధానానికి.. మద్దతుగా.. వ్యతిరేకంగా నిలబడకుండా.. ప్రజాస్వామ్యబద్ధంగా.. సమాఖ్య స్ఫూర్తితో వ్యవహరించింది. కానీ తమ వరకూ తమ విధానాన్ని స్పష్టం చేయాలనుకున్నప్పుడు అమరావతికే మద్దతు పలికింది.

### రూ. 40 వేల కోట్ల నిర్మాణ పనులకు అనుమతి


అమరావతిలో 40 వేల కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన %జ=ణూ% సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉంది. 73 పనులకు సీఆర్డీఏ నుంచి అనుమతి వచ్చింది. 63 పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటి విలువ 39,678 కోట్లుగా ఉంది. అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం మొత్తంగా 64 వేల 721 కోట్లు అవసరం కానున్నాయి. వివిధ రకాల ఆదాయ మార్గాల ద్వారా అమరావతి పనులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసి పెట్టుకుంది.

# 'తెలుసు కదా' అంటున్న సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ అప్ కమింగ్ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఎమోషన్స్, కలర్స్, లైఫ్ సెలబ్రేషన్ గా ఉంటుందని హామీ ఇస్తోంది. హోలీ సందర్భంగా, పండుగ సారాంశాన్ని పర్ఫెక్ట్ గా చూపించే స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో సిద్ధు, రాశి, శ్రీనిధి అందరూ కలిసి పండుగను ఆనందంగా సెలబ్రేట్ చేసుకుంటూ కలర్ ఫుల్ గా కనిపించారు. సిద్ధూ సాంప్రదాయ కుర్తా ధరించి కనిపించగా, రాశి, శ్రీనిధి చీరలలో చక్కదనం జోడించారు. వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. తెలుసు కదా కూడా పండుగలాగే ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని ఈ విజువల్ ప్రామిస్ చేస్తోంది.



# 'మోగ్లీ 2025' బర్త్ డే స్పెషల్ పోస్టర్

తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత నెలలో ప్రారంభమైంది. రోషన్ కనకాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్మాతలు ఒక అద్భుతమైన కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇంటెన్స్ లుక్, మెడ గొలుసులా వేలాడుతున్న గద, చేతి చుట్టూ చుట్టబడిన వస్త్రం, అతని పాత్ర యొక్క వ్యక్తిత్వాన్ని ఎలివేట్ చేస్తుంది. మోగ్లీ 2025లో అతని పాత్ర యొక్క యాక్షన్-ప్యాక్డ్ స్వభావాన్ని సూచిస్తోంది. సినిమా గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.



# 'రైస్ మిల్' షూటింగ్ పూర్తి



శ్రీ మహా ఆది కళాక్షేత్రం ప్రొడక్షన్స్ నెంబర్ 1గా తెరకెక్కుతున్న చిత్రం 'రైస్ మిల్'. యూత్ ఫుల్ డ్రామాగా రూపుదిద్దుకోబోతోన్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్దంగా ఉంది. లౌక్య, మేఘన, హరీష్, కార్తిక్, వరుణ్, కేశవ, దిల్ రమేష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కనున్న ఈ చిత్రంతో సి.ఎం.మహేష్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా..ఎమ్.వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ సాయిని నిర్మిస్తున్నారు. బి.ఆర్.రాజేష్ సహ నిర్మాతగా, సుధాకర్ విశ్వనాధుని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యువత గ్రామాలకు, గ్రామాలు దేశానికి వెన్నెముక అనే కాన్సెప్ట్ తో రైస్ మిల్ చిత్ర కథాంశం ఉంటుంది. కేవలం 21 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకొని ఈ వేసవిలో విడుదలకు సిద్దంగా ఉంది. హైదరాబాద్ మరియు చుట్టు పక్కల గ్రామాల్లో ఈ చిత్ర షూటింగ్ జరుపుకుంది. ఉగాది సందర్భంగా ఈ చిత్ర సాంగ్స్ ను మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాలో 5 బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి.

# మార్చి 21న ది సస్పెక్ట్

ది సస్పెక్ట్ తెలుగు చిత్రం మార్చి 21న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ కి రెడి అయ్యింది. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం లో రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ తదితరులు నటించారు. ఈ సినిమాకి రాధాకృష్ణ గర్నెపూడి దర్శకత్వం వహించగా టెంపుల్ టౌన్ టాకీస్ బ్యానర్ మీద కిరణ్ కుమార్ నిర్మించారు. క్రైమ్ థ్రిల్లర్ గా ది సస్పెక్ట్ కొత్తకోణంలో పరిశోధన మరియు ఒక హత్య చుట్టూ జరిగే కథ. కిరణ్ కుమార్ నిర్మాతగా టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో రాబోతున్న ది సస్పెక్ట్ చిత్రం ప్రేక్షకులకు కొత్త ఫీల్ ఇస్తుంది అని చిత్ర యూనిట్ తెలియచేసారు. ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించిన కెమెరామెన్ రాఘవేంద్ర, మ్యూజిక్ డైరెక్టర్ ప్రజ్వల్ క్రిష్, ఎడిటర్ ప్రవీణ్ ప్రతిభ చిత్రంలో కనబడుతుంది.





# ఇంటెన్స్ ప్రీ-టీజర్ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఇప్పటికే ఫస్ట్ లుక్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. మూవీ ప్రీ-టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రాబోయే ఇంటెన్స్ యాక్షన్, ఉత్కంఠను రుచి చూపించే అద్భుతమైన ప్రీ-టీజర్ విడుదలతో ఉత్సాహం న్యూ హైట్స్ కి చేరుకుంది. ప్రీటీజర్ లో కళ్యాణ్ రామ్ ఒక పడవపై కూర్చుని, సముద్రం వైపు చూస్తూ తన చూపులు కదలకుండా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన అతని చొక్కా, అతని చుట్టూ ఉన్న అల్లకల్లోలాన్ని సూచిస్తుంది, పడవలు దగ్గరకు వస్తున్నప్పుడు అతని ఫెరోషియస్ లుక్ జరగబోయే పెద్ద యుద్ధాన్ని చూస్తోంది. ప్రీ-టీజర్ జరగబోయే బ్లాస్ట్ కి టోన్ సెట్ చేసింది. ఇది యాక్షన్ రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన నేపథ్య సంగీతం పవర్ ఫుల్ గా వుంది. టీజర్ మార్చి 17న విడుదల అవుతుంది.

# స్ట్రీమింగ్‌కి 'మన్యం ధీరుడు'

అమెజాన్ ప్రైమ్ లో మన్యం ధీరుడు చిత్రం విడుదల అయింది. ఈ సందర్భంగా విశాఖపట్నం అల్లూరు సీతారామరాజు పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సక్సెస్ మీట్ కి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆర్. వి. వి. మూవీస్ బ్యానర్ పై ఆర్ వి వి సత్యనారాయణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మన్యం ధీరుడు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రిలీజ్ అయి సక్సెస్ సాధించిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీనింగ్ అవుతుంది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అతి త్వరలో సినీ హబ్ గా విశాఖను మారుస్తామని దీనిపై ఇప్పటికే కమిటీలు వేశామన్నారు. రవీంద్ర భారతి తరహాలో శంకుస్థాపనలు కూడా చేశామని అతి త్వరలోనే దీన్ని పూర్తి చేసి విశాఖ ప్రజలకు అందుబాటులో ఉండే కార్యక్రమం చేస్తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు పాత్ర చేసినటువంటి ఆర్ వి వి సత్యనారాయణ గారిని ఎంతగానో కొనియాడారు. ఇలాంటి చిత్రాలు ప్రస్తుత జనాలకి ఎంతైనా ఉపయోగ కరమని ఇది కచ్చితంగా చూడదగ్గ సినిమా అని చెప్పుకొచ్చారు. అనంతరం నిర్మాత, హీరో ఆర్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సినిమా కోసం కత్తి యుద్ధం విలువిద్యలో శిక్షణ తీసుకున్నానని, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు చేసిన వీరోచిత పోరాటం ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు.



# రాబిన్ హుడ్ నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ పోస్టర్

హీరో నితిన్ మోస్ట్ ఎవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. ఈ చిత్రంలో ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఈ చిత్రం నుండి అతని ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. డేవిడ్ వార్నర్ షార్ట్ హెయిర్ కట్‌లో ట్రెండీ దుస్తులు ధరించి పోస్టర్‌లో ఫుల్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అతని చిరునవ్వు, కూల్ ఎక్స్‌ప్రెషన్ ఎట్రాక్టివ్‌గా వున్నాయి. స్పాట్‌లైట్ అతని మెరిసే ముఖాన్ని హైలైట్ చేస్తుంది. రాబిన్ హుడ్‌లో వార్నర్ పాత్ర అతిథి పాత్ర అయినప్పటికీ, అతని ప్రపంచ ప్రజాదరణ, మ్యాసీవ్ సోషల్ మీడియా ఫాలోయింగ్ అతని ప్రజెన్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంతో అతని అసోషియేషన్ భారీ సంఖ్యలో ప్రేక్షకులను అలరించనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్‌గా, రాం కుమార్ ఆర్ట్ డైరెక్షన్ నిర్వర్తిస్తున్నారు.



# పొయెటిక్ లవ్ స్టోరీ "కాలమేగా కరిగింది" ట్రైలర్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు."కాలమేగా కరిగింది" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు.



# సమంత సొంత ప్రొడక్షన్ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' ప్రొడక్షన్ నెం. 1

ప్రముఖ నటి సమంత ప్రస్తుతం నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. సమంత సొంత నిర్మాణ సంస్థ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' ఆధ్వర్యంలో తొలి ప్రాజెక్ట్ 'శుభం' చిత్రీకరణ విజయవంతంగా పూర్తయిది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్టైన్మెంట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉండనుందని సమాచారం. వసంత్ మరిగంటి రాసిన ఈ కథను సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కిస్తున్నారు. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారిని సినిమా బండి చిత్రంతో ప్రవీణ్



కంద్రేగుల పరిశ్రమకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు.

# "అనగనగా ఆస్ట్రేలియాలో" ట్రైలర్ లాంచ్

సహాన ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై బి.టి.ఆర్ శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో తారక రామ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం అనగనగా ఆస్ట్రేలియాలో. తాజాగా ఈ చిత్ర ట్రయిలర్ విడుదల అయింది. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతో వినుత్నంగా జరిగిన ఈ కార్యక్రమంలో



రచయిత, దర్శకుడు తారక రామ పాల్గొన్నారు. సినిమా గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. దర్శకుడు తారక రామ మాట్లాడుతూ.. ఈ చిత్ర షూటింగ్ మొత్తం ఆస్ట్రేలియాలోనే చేశామన్నారు. అయితే నటీనటులు, సాంకేతిక నిపుణులు మాత్రం తెలుగు వారే అని వెల్లడించారు. తెలుగు వాడు అయిన తాను ఆస్ట్రేలియాలో ఐటీ జాబ్ చేసుకుంటూ అక్కడే సెటిల్ అయినట్లు చెప్పారు. చిన్నతనం నుంచి సినిమాలపై ఇష్టంతో జాబ్ చేసుకుంటూనే ఫిల్మ్ కోర్స్ లో మాస్టర్స్ చేసినట్లు చెప్పారు. సినిమాపై ఉన్న ఇష్టమే తనను ఈ సినిమా తీసేలా చేసిందని చెప్పారు. ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ వాతావరణం చాలా వింతగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో సినిమా చేయడం చాలా కష్టమైనప్పటికీ ఈ చిత్రాన్ని పూర్తి చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. మొత్తం షూటింగ్ 122 రోజుల్లో 83 లోకేషన్స్ లో పూర్తి చేసినట్లు చెప్పారు. చాలా మంది స్క్రిప్ట్ చదవి ఈ చిత్రం ఇక్కడ చేయడం కష్టమన్నారు.

# ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే 'పెళ్లి కాని ప్రసాద్'

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'పెళ్లికాని ప్రసాద్' సినిమా కోసం మాకు మేము ఒక ఎగ్జామ్ రాసుకున్నాం. నా మనస్సాక్షిగా 100% మంచి మార్కులు వేసుకున్నాను. ఈ సినిమాకి ఆడియన్స్ దగ్గర కూడా మంచి మార్కులు పడతాయని



ఆశిస్తున్నాను. సినిమా చాలా బావొచ్చింది. మార్చి 21న మీరంతా సినిమా చూసి జెన్యూన్ గా రివ్యూ ఇస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ గా నటించిన ప్రియాంక శర్మ గారికి థాంక్యూ. అన్నపూర్ణమ్మ గారు ప్రమోదిని గారు మిగతా నటులంతా ఈ సినిమాలో చేసే హడావిడి తప్పకుండా మీకు కడుపుబ్బా నవ్విస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ మురళి గౌడ్ క్యారెక్టర్స్ లో ఒక సిన్సియారిటీ కనిపిస్తుంది. ఈ సినిమా మంచి ఫన్ బ్లాస్ట్ గా ఉంటుంది. నిర్మాతలు ఎక్కడ కూడా రాజీపడకుండా సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి ఆడియన్స్ అందరు కూడా గొప్పగా మాట్లాడే సినిమా తీశారు. మా సినిమా టీజర్ లాంచ్ చేసిన ప్రభాస్ అన్నకి థాంక్యూ సో మచ్. మా ట్రైలర్ ని విక్టరీ వెంకటేష్ గారి లాంచ్ చేశారు. ఒరిజినల్ పెళ్ళికాని ప్రసాదు వెంకటేష్ గారు కాబట్టి ఆయన నన్ను ఆశీర్వదించి సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకున్నారు. ఆయనకి ధన్యవాదాలు. ఎస్విసి లాంటి గొప్ప బ్యానర్ లో ఈ సినిమా రిలీజ్ కావడం మా అదృష్టం. మంచి కంటెంట్ ఉంటేనే వాళ్లు రిలీజ్ చేస్తారు. దిల్ రాజు గారి కి శిరీష్ గారికి థాంక్యూ వెరీ మచ్. వారి దగ్గరే ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా ఎదిగాను. ఇంత లాంగ్ టైం తర్వాత వారి బ్యానర్లో సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా,ఎమోషనల్ గా ఉంది. నన్ను సపోర్ట్ చేసిన వారి బ్యానర్ కి, మారుతి గారికి, కి అనిల్ అన్నకి, అందరికీ మంచి పేరు తీసుకొచ్చే సినిమా చేశాను. ఈ సినిమా వెంట నిలబడ్డ అందరికీ థాంక్యూ సో మచ్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044